01 page 13_01 page 13.qxd 12-03-2026 PM 11:11 Page 1

కర్నూలు | నంద్యాల వార్త
13 మార్చి 2026 శుక్రవారం పేజీలు 4

పశు వైద్యులు రైతులకు అందుబాటులో ఉండాలి

మిడుతూరు,మార్చి 12,ప్రభాతవార్త:
పాడి పశువుల పెంపక రైతులకు పశు వైద్యులు అందుబాటులో ఉండాలని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. గురువారం మండల పరిదిలోని రోల్లపాడు గ్రామంలో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిభిరాన్ని ఎమ్మెల్యే వైద్యుల సమక్షంలో పవువులకు ఎటువంటి వ్యాధి లక్షణాలు సోకాకుండా టీకాలు వేసి ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతు కూటమి ప్రబుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని అందరు సధ్వినియోగం చేసుకోవాలని, పవువులకు ట్యాగింగ్ చేయించుకోవాలని, అలాగే పశువులకు గాలి కుంటు టీకాలు వేయించాలని జాగ్రత్తలు పాటించాలని ఆయన రైతులకు సూచించారు. అనంతరం పాడి రైతులకు పశువుల మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్లు కాతా రమేష్‌రెడ్డి, మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సుదాకర్‌యాదవ్, స్వామిరెడ్డి, వివరామిరెడ్డి, సర్వోత్తమరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

నగరప్రగతికి.. పాటుపడ్డాం..!

- ఐదేళ్ళల్లో అనేక మార్పులు తీసుకువచ్చాం
- పొరుగుగా అభివృద్ధికి సహకారం కొనసాగిస్తాం
- ముగిసిన పాలకవర్గ తుది సర్వసభ్య సమావేశం
- సభ్యులకు సత్కారం, విందు, బ్యాగ్ కానుకలు
- 2026-27 బడ్జెట్‌కు అమోద ముద్ర

కర్నూలు మున్సిపల్, మార్చి 12, ప్రభాతవార్త:
నగరప్రగతికి గడిచిన ఐదేళ్లుగా ఎంతగానో పాటుపడ్డామని మునుముందు సైతం నగరాభివృద్ధికి పొరుగుగా తమవంతు సహకారం కొనసాగిస్తామని మేయర్ బి వై రామయ్య, కార్పొరేటర్లు ఉద్ఘాటించారు. గురువారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మేయర్ అధ్యక్షతన తుది సర్వసభ్య సమావేశం నిర్వహించారు. చివరి సమావేశం కావడంతో మేయర్, డిప్యూటి మేయర్లు స్లాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లకు అలాగే ప్రస్తుత పాలకవర్గ సభ్యులు ఎన్నికై అనారోగ్యకారణాలతో మృతిచెందిన గిప్సన్ అనివార్య కారణాలతో పదవి కోల్పోయిన కాశిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు జ్ఞాపిక, బ్యాగ్‌ను కమిషనర్ విశ్వనాథ అందించారు. పాలక వర్గ సభ్యులు, అధికారులు పాత్రికేయులు విందు భోజనం అరగించారు. తొలుత 2026-27 సంవత్సరానికి సబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలు అమోదించారు. అనంతరం 72 అజెండా తీర్మాణాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వీధి దీపాలు, అక్రమణలు, వెండర్‌జోన్‌లు, ట్రేడ్ లైసెన్స్ వంటి అంశాలపై చర్చించారు. సమావేశంలో డిప్యూటి మేయర్లు సిద్దారెడ్డి రేణుక, నాయకలు అరుణ, ఆదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి నాగరాజు, మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్యధికారి నాగప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆరుగాలం పండించిన.. పంట..పశువుల పాలు!

- టమోటాకు కనీసం ధర లేక అప్పుల పాలు
- కిలో రెండు రూపాయలకు పడిపోయిన ధర
- రవాణా ఖర్చులు కూడా రాని వైనం

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో టమోటా ధర కుప్పకూలింది. 25 కిలోల టమోటా బాక్సు ధర కేవలం 50 రూపాయలు మాత్రమే. అంటే కేవలం కిలో రెండు రూపాయలు అన్న మాట. ఇలాంటి పరిస్థితులలో కూలీల ఖర్చులు రవాణా ఖర్చులు కూడా రావట్లేదు. ఈ ఉద్దేశంతో పాలంలోనే పంటని గొర్రెలకు, పశువులకు మేతగా వదిలేస్తున్న దృశ్యాలు చూపరులను కంటతడి పెట్టిస్తున్నాయి. కోటి ఆశలతో సాగుచేసిన టమోటా పంట మరోసారి రైతులను అప్పులపాలు చేసింది. పంట చేతికి వచ్చాక టమోటాకు ధరలు లేకపోవడంతో కాయలను పాలంలోనే కోయకుండానే వదిలేశారు. ఇంకొందరు రైతులు గొర్రెలు, పశువులకు మేతగా వేస్తున్న ఘటన కర్నూలు జిల్లాలో చోటు చేసుకుంది.

కర్నూలు, మార్చి 12,ప్రభాతవార్త:
కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం కేంద్రంలో చాలా మంది రైతులు ఎన్నో ఆశలతో టమోటా పంటను సాగు చేశారు. ఒక ఎకరాకు సుమారు రూ. 60 వేలు నుండి 80 వేలు పెట్టుబడి పెట్టారు. కాయలు కూడా ఎంతో బాగా పండాయి. దీంతో రైతులు ఈ సారి టమోటాతో తమ

ఎం.పి. ఎమ్మెల్యే వర్గీయుల మధ్య ఘర్షణ

-పైపాలెం గ్రామంలో ఉద్రిక్తత

నందికొట్కూరు,మార్చి 12,ప్రభాతవార్త:

నంద్యాల జిల్లా మిడుతూరు మండలంలోని పైపాలెం గ్రామంలో గురువారం ఎం.పి. ఎమ్మెల్యే వర్గీయుల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పైపాలెం గ్రామం వద్ద ఏర్పాటు చేసిన సోలార్ ప్రాజెక్టు వలన గ్రామానికి భూమి లేక ఇబ్బందులు ఏర్పాడ్డాయని గ్రామాభివృద్ధి కోసం మరియు పశుపోషణ నిమిత్తం భూమి కేటాయించాలని ఎంపి వర్గీయులు మండల తహాసిల్దార్‌ను కలిసి కోరారు. అదే సమయంలో అక్కడికి ఎమ్మెల్యే వర్గానికి చెందిన అనుచరులు, బిజేపి నాయకుడు శ్రీనువాసగౌడ్ రావడంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదం చోటు చేసుకొని ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో ఒక వ్యక్తికి గాయాలు అయ్యాయి. ఈ విషయం తెలిసిన వెంటనే నందికొట్కూరు రూరల్ సి.ఐ. సుబ్రమణ్యం గ్రామానికి చేరుకొని ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సైలు, పోలీసులతో గట్టి భందోబస్తు ఏర్పాటు చేశారు.

సిఎంతో అభివృద్ధి అంశాలపై అభిరుచి మధు చర్చ

నంద్యాల, మార్చి 12, ప్రభాతవార్త ప్రతినిధిః

నంద్యాల జిల్లా అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలపై నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు అభిరుచి మధు రాష్ట్ర ముఖ్యమంత్ర నారా చంద్రబాబు నాయు డుతో చర్చించారు. జిల్లాలో మౌలిక వసతుల అభివృద్ధి, రహదారులు, తాగునీటి సదుపాయాలు, యువతకు ఉపాధి అంశాలు, పరిశ్రమల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టిసారించారు. జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని నంద్యాల ప్రజలకు ఉపయోపడే పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని ముఖ్య మంత్రిని అభివరుచి మధు కోరారు. నంద్యాల ప్రాంత అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు కూడ ఈసందర ర్భంగా ఆయన వివరించారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేం దుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని సిఎం హామి ఇచ్చినట్లు అభిరుచి మధు పేర్కొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ తో బాధితులకు మేలు

: పత్తికొండ ఎమ్మెల్యే కేఇ శ్యాంబాబు

వెల్దుర్తి, మార్చి 12,ప్రభాతవార్త :
సీఎం రిలీఫ్ ఫండ్ తో బాధితులకు మేలు జరుగుతుందని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాలతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్యాంబాబు ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే శ్యాంబాబు,వెల్దుర్తి మండలం గుంటుపల్లి టిడిపి నాయకులు ఈదుల వెంకటరాముడుతో కలిసి గొట్టిపాటి భాస్కర్ కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.51 వేలరూపాయలు చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గొట్టిపాటి దను, బూత్ ఇంచార్జ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ విమర్శలు దొంగే..దొంగ దొంగ అన్నట్లే..!

జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుడిసె ఆది కృష్ణమ్మ

కర్నూలు,హాస్పటల్ మార్చి12,ప్రభాతవార్త:
కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న విమర్శలు దొంగే దొంగ దొంగ అన్నట్లుగా ఉన్నాయని కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ విమర్శించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, 2019 నుంచి 2024 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని ఆరోపించారు. వైసీపీ పాలనలో ప్రజలకు, సామాజిక వర్గాలకు న్యాయం జరగలేదని, అక్రమాలు పెరిగాయని అన్నారు. ప్రజలు నమ్మి అధికారాన్ని ఇచ్చినా, ఆశలను నెరవేర్చడంలో జగన్ ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. అందుకే 2024 ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతూ కూటమి పార్టీలకు భారీ మెజారిటీ ఇచ్చారని పేర్కొన్నారు. జగన్ పాలనలో ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలు జరిగాయని, అనవసర అరెస్టులు జరిగాయని ఆమె విమర్శించారు. అలాగే రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాకపోగా, ఉన్న పరిశ్రమలు కూడా ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. ప్రజల మద్దతు పెరుగుతున్నందునే జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆది కృష్ణమ్మ విమర్శించారు.

వైసీపీ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కర్నూలు ఆర్బన్ మార్చి 12 ప్రభాతవార్త :
వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని ర్నాభూపాల్ రెడ్డికల్లూరు 29వ వార్డులో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహం దగ్గర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి మరియు కర్నూలు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఎద్దుల శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాటసాని రామభూపాల్ రెడ్డి హాజరై, పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ 14 వార్డుల కార్పొరేటర్లు, నాయకులు మండల నాయకులు కార్యకర్తలు,పార్టీ లో వివిధ హోదాలలో ఉన్నవారు పాల్గొన్నారు.

ప్రజలు మెచ్చిన పార్టీ వైఎస్సార్సీపీ..!

- మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ఆదోనిటౌన్, మార్చి 12, ప్రభాతవార్త:
ప్రజలు మెచ్చిన పార్టీ వైఎస్సార్సీపీ పార్టీ అని, ప్రజా సంక్షేమానికి వైఎస్సార్సీపీ పార్టీ కట్టుబడి ఉందని ఆ పార్టీ ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు.. గురువారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయం వద్ద పార్టీ 16వ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పార్టీ జెండాను మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఎగుర వేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఆదోని నియోజకవర్గ పరిశీలకులు తెర్నెకల్ సురేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల తప్పుడు ప్రచారాలతో దొంగ ఈవీఎంలతో అధికారంఒకి వచ్చిందన్నారు. చంద్రబాబునాయుడు సింగిల్‌గా పోటీ చేసే దమ్ము లేక జనసేన పార్టీ, బీజేపీ పార్టీలను కలుపుకుని ఈ రాష్ట్రంలో ప్రశ్నిస్తున్న వారిపై రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు పరుస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి ఉన్నప్పుడు రెండు సంవత్సరాలు కరోనా కష్టాల్లో కూడా రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్న పేదలకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఐదు సంవత్సరాల పరిపాలనలో పేదల కోసం 3 లక్షల 30 వేల కోట్లు ఖర్చు చేశాడన్నారు. నేడు చంద్రబాబునాయుడు ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో పరిపాలన పూర్తిగాకముందే 3,30 వేల కోట్లపైనే ఖర్చు చూపిస్తూ పథకాలు కూడా సరిగా అందించకపోగా 20 లక్షల ఉద్యోగాలు అంటూ నిరుద్యోగభృతి అంటూ నిరుద్యోగులను మోసం చేస్తోందన్నారు. 50 సంవత్సరాలకే పింఛన్ ఇస్తానని ఇంట్లో ఎంతమంది మహిళలు ఉంటే అంతమందికి ప్రతి నెలా రూ.1500 ఇస్తామని ఈ రాష్ట్ర ప్రజలు అందరినీ కూడా మోసం చేసిన ఘన చరిత్ర చంద్రబాబునాయుడి గారిదన్నారు. తిరుపతి లడ్డులో మీ హయాంలో కల్తీ జరిగితే అది జగన్‌మోహన్‌రెడ్డి

• వివరాలు 2లో

సి క్యాంపు రైతు బజార్లో క్యాంటీన్ తొలగింపు - షాపుల నిర్మాణంపై వివాదం

కర్నూలు అర్బన్ మార్చి 12 ప్రభాతవార్త :
కర్నూలు సి క్యాంపు రైతు బజార్లో చాలా కాలంగా రైతులకు తక్కువ ధరకు టిఫిన్, భోజనం అందిస్తున్న క్యాంటీన్‌ను తొలగించి ఆ స్థానంలో మూడు షాపులను నిర్మించేందుకు మార్కెటింగ్ శాఖ అధికారులు చర్యలు చేపట్టడం వివాదానికి దారితీసింది. రైతు బజార్లో చాలా కాలంగా నడుస్తున్న ఆ షాపుల విషయంలో కొందరు ప్రైవేటు వ్యక్తులు పెట్టుబడులు పెట్టి నిర్మాణాలు చేపట్టినట్లు అంతర్గతంగా తెలిసిన విషయమని స్థానికులు పేర్కొంటున్నారు.ఈ అంశంపై మార్కెటింగ్ శాఖ సీఈఓ ఆదేశాల మేరకు జేడీ రామాంజనేయులు రైతు బజార్‌ను సందర్శించి పరిస్థితులను పరిశీలించి వివరాలు సేకరించినట్లు సమాచారం. ఈ సందర్భంగా తరుణ్ సాయి అనే వ్యక్తి దాదాపు రూ.7 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టి ఒక షాపు నిర్మించుకున్నానని, భాష అనే వ్యక్తి ఇంకొక షాపు నిర్మించుకున్నట్లు అధికారుల భరోసాతోనే ఈ పనులు చేపట్టినట్లు తెలుస్తోంది. అయితే జేడీ రామాంజనేయులు వారిని"ఎందుకు షాపు కట్టించుకున్నావు? ఎవరి అనుమతితో నిర్మించావు?" అని బహిరంగంగానే ప్రశ్నించినట్లు సమాచారం. దీనికి ప్రతిగా తరుణ్ సాయి మాట్లాడుతూ మార్కెటింగ్ శాఖ అధికారుల అనుమతితోనే పీజీఆర్ఎస్‌లో అర్జీలు ఇచ్చినట్లు, మార్కెటింగ్ శాఖ వద్ద బడ్జెట్ లేదని చెప్పడంతో అధికారుల భరోసా మీదనే, జీవనోపాధి కోసం ముందడుగు వేసి షాపు నిర్మించానని జెడి రామాంజనేయులు కు వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఇప్పటివరకు షాపులు నిర్మించిన వారికి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, ఓపెన్ టెండర్ ప్రక్రియ కూడా చేపట్టకుండా ఆలస్యం చేస్తున్నందుకు సంబంధిత వారికి త్వరగా డబ్బులు చెల్లించాలని జేడీ రామాంజనేయులు మార్కెటింగ్ శాఖ ఏడి నారాయణమూర్తి కు సూచించినట్లు రైతులు చర్చించుకుంటున్నారు. ఈ విషయమై మార్కెటింగ్ శాఖ ఏడి నారాయణమూర్తిని వివరణ కోరగా, తరుణ్ సాయి అనే వ్యక్తి తన ఖర్చుతో షాపు నిర్మించుకున్నాడని, ఆ షాపును తనకే ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై మార్కెటింగ్ శాఖ సీఈఓ ఆదేశాల మేరకు ప్రత్యేక ఎంక్వైరీ కమిటీని నియమించినట్లు ఆయన వెల్లడించారు.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న.. కార్యకర్తలు

– సాదరంగా ఆహ్వానించిన ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి
మంత్రాలయం, మార్చి 12, ప్రభాతవార్త:
మండలంలోని చెట్నహళ్లి, మాధవరం గ్రామాల వైసీపీ కార్యకర్తలు గురువారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి సమక్షంలో వీరు పార్టీలో చేరారు. వీరిని ఇన్‌చార్జి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చెట్నహళ్లి గ్రామానికి చెందిన వెంకటేష్, బాబు, హుసేని, డేవిడ్, మోజస్, శాంసన్, అలాగే మాధవరం గ్రామానికి చెందిన పెద్ద నరసన్న, చిన్న నరసన్న, చాకలి వెంకటేష్, నరసప్ప, నాగరాజు, అరివిలి రఘు, శివ, నరసప్పప, రాఘవేంద్ర తదితర సుమారు 50 కుంబాలు టీడీపీ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచాల సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, భీమయ్య, ఆలం, మాబాషా, బూదురెడ్డి, అల్తాఫ్, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

కారు ఆటో ఢీ ముగ్గురికి తీవ్రగాయాలు

చాగలమర్రి, మార్చి 12, ప్రభాతవార్తః

మండలంలోని ముత్యాలపాడు గ్రామ సమీపంలో ఆటో కారు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆళ్లగడ్డ మండలం బాచిపల్లె నుండి చాగలమర్రి వైపు వస్తున్న ఆటోను ఎదురుగా వస్తున్న కారు ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈఘటనలో ఆటోల ప్రయాణిస్తున్న ఖాజా వలి కాలు విరగగా రహంతుల్లా, మౌలిలాలకు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను చికిత్స నిమిత్తం ఆళ్లగడ్డ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళలను గౌరవించిన చోట దేవతలు కొలువై ఉంటారు..!

నంద్యాల, మార్చి 12,ప్రభాతవార్తప్రతినిధి : మహిళలను గౌరవించిన చోట దేవతలు కొలువై ఉంటారని దేశంలోనే ఉన్నత పదవుల్లో మహిళలే కీలక పాత్ర పోషిస్తున్నారని నంద్యాల మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా ,కమీషనరు బండిశేసన్న లు అన్నారు. గురువారం నంద్యాల మున్సుపల్ కార్యాలయంలో చైర్మన్ మాబున్నీసా కమీషనరు బండి శేసన్న వైస్‌చైర్మన్ పామ్‌షావలి కౌన్సిలర్ల అధ్యర్యంలో అవంతర్ జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శానిటేషన్ మహిళా సిబ్బందిని సన్మానించారు. అనంతరము వారికి పరిశుబ్రతకు సంబందించిన వస్తువులను పంపిణీ చేశారు ఈసందర్భముగా చైర్మన్ కమీషనర్లు మాట్లాడుతూ నాడు మహిళలకు సముచిత స్థానము ఇవ్వాలని ఉద్దేశ్యం నాడు నేడు ప్రభుత్వంకు ఉందన్నారు. దేశంలో అన్ని రంగాల్లో మహిళలు ప్రదా పాత్ర పోషిస్తున్నారన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాల న్నారు. మహిళలను గౌరవించే చోట దేవతలు కొలువై ఉంటారన్నారు. మున్సుపల్ కమీషనరు బండిశేషన్న మాట్లాడుతూ మహిళలకు సముచితస్థానము ఇవ్వాలని శానిటేషన్ మహిళాసిబ్బందికి సన్మానము చేయాలని నిచ్చయించుకుని ఈ రోజు సన్మానము చేస్తున్నామన్నారు. చైర్మన్ మాబున్నీసా చక్కటి సేవలు అందిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో మున్సుపాల్టిలో పని చేస్తున్నరెగ్యులరు సిబ్బందికి మాత్రమే వారికి ఇచ్చే దుస్తులు సబ్బులు, చెప్పులు, గ్లౌజులు కొబ్బరి నూనెలలు అందిస్తారని అప్ కాస్ సిబ్బందికి ఎక్కడా ఈ వస్తువులు ఇవ్వరని నంద్యాలలో మాత్రమే చైర్మన్,వైస్ చైర్మన్‌లు అందరూ మన వద్ద పని చేసే సిబ్బదికి అందరితో సమానంగా ఇవ్వాలని బర్జెట్ రూపొందించి అన్ని వస్తువులు ఇవ్వడము రాష్ట్రంలో ప్రదమమంఅన్నారు. మన కోసం పాటుపడుతున్న వారందరికి ఇస్తూ

నలుగురు మహిళలకు సన్మానము చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో బాగంగా ప్రొటక్షన్ గ్రూపుకు చేరుకున్న ఘనత మీ కష్టంతోనే సాధ్యమైందని సిబ్బందిని అదికారులను అబినందించారు ఏప్రిల్ 1నుంచి ప్రత్యేక టీం వస్తుందని నంద్యాలో టాయిలెట్స్ కాల్వలు పార్కులెఉ స్లేగ్రౌండ్సు వదులు డంపింగ్ యార్డ శుబ్రంగా పెట్టేందుకు వస్తున్న ఈ టీంకు అందరూ సహకిరించాలన్నారు. నంద్యాలలో ప్రతి ఒక్కరు కష్టపడితే బారతదేశంలో కీర్తించే స్థాయికి వస్తున్నారు.

మనవత్వాన్ని చాటుకున్న డాక్టర్. శంకర్ శర్మ

కర్నూలు సీటీ, మార్చి 12, ప్రభాతవార్త : కర్నూలు మర్దూర్ నగర్ లోని అమ్మ వృద్దుల శరణాలయానికి ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ ఫ్యాన్లను విరాళంగా ఇచ్చారు. వేసవిలో ఎండతీవ్రత ఎక్కువగా ఉన్నందున వృద్దులు ఇబ్బందులు పడకూడదని తనవంతు సహాయం చేసినట్లు డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. తల్లిదండ్రులను పిల్లలు బాగా చూసుకోవాలని ఆయన కోరారు. వృద్ధాశ్రమాల్లో తల్లిదండ్రులను వదలడం సరికాదన్నారు. వృద్దులకు సేవ చేస్తున్న నిర్వాహకులను డాక్టర్. శంకర్ శర్మ అభినందించారు. భవిష్యత్తులో అమ్మ వృద్దుల శరణాలయానికి తన వంతు సహాయం అందిస్తానని తెలిపారు.

16న మున్సిపల్ కౌన్సిల్ సాదారణ సమావేశం

నందికొట్కూరు,మార్చి 12,ప్రభాతవార్త: ఈ నెల 16న నందికొట్కూరు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించబడుతుందని కమీషర్ జి.వెంకటరామిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు పురపాలక సంఘం కార్యాలయంలో జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

బాలికలకు హెచ్‌పివి వ్యాక్సిన్

జూపాడుబంగ్లా,మార్చి 12,ప్రభాతవార్త: 14 సంవత్సరాల వయస్సు కలిగిన బాలికలకు జూపాడుబంగ్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాదికారి డా.గంగాధర్ పర్యవేక్షణలో హెచ్‌పివి వ్యాక్సిన్ వేయడం కార్యక్రమం ప్రారంభం చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో నలుగురు బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రాకుండా హెచ్‌పివి వ్యాక్సిన్ వేశారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ షేక్ వాహబ్ వ్యాక్సిన్ ప్రాముఖ్యతను వివరించారు. హెల్త్ సూపర్‌వైజర్ విజయ లక్ష్మమ్మ, ఏఎన్ఎం దొరకమ్మ, ఎంఎల్‌హెచ్‌పి రాజ్‌కుమార్, ఫార్మసిస్టు వెంకటేశ్వర్లు, ల్యాబ్ టెక్నీషియన్ చెంచన్న, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మోటారు వాహనాల షో రూములను తనిఖీ చేసిన ఆర్టీఓ

నందికొట్కూరు,మార్చి 12,ప్రభాతవార్త: పట్టణంలోని మోటారు వాహనాల (షో)షాపులపై ఆత్మకూరు ఆర్టీఓ సత్యనారాయణరెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. టీవీఎస్. బజాజ్ , సోనాలికతో పలు షాపులను తనిఖీ చేశారు. వాహనాలకు సంభంధించిన ధరలు, ఇన్సూరెన్స్, లైఫ్‌టాక్స్, లైసెన్స్, ఫీజు వివరాల బోర్డులు లేక పోవడంతో షాపు నిర్వాహకులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ మోటారు వాహనాల విక్రయాల్లో పారదర్శకత పాటించడంతో పాటు తప్పని సరిగా ప్రభుత్వ నిభందనలు పాటించాలని దానిని అతిక్రమిస్తే భారీగా జరిమానాలు విధిస్తామని అలాగే సంభందిత డీలర్‌పై కేసు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. వాహనం కొనుగోలు దారుని నుండి ఆర్టీఓ ఆఫీసుకు డబ్బుకట్టాలని వసూలు చేస్తున్నారని మా దృష్టికి వచ్చిందని అది ఆర్టీఓ ఆఫీసుకు ఎలాంటి సంభందంలేదని దీనిపై షో నిర్వాహకులను హెచ్చరించడం జరిగిందని ఆర్టీఓ తెలిపారు. బోర్డు లేకుండా ట్రాక్టర్ షో రూము నిర్వహించడాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించాలని అదికారులకు ఆర్టీఓ సూచించారు. అనంతరం పలువాహనాలను తనిఖీ చేశారు.

కన్నడీగులకు(భక్తులకు) అల్పాహారం పంపిణి

నందికొట్కూరు,మార్చి 12,ప్రభాతవార్త: ఉగాది పండుగ పురస్కారించుకొని శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామిని దర్శించుకునేందుకు కర్ణాటక, ఇతర ప్రాంతాలల నుండి పాదయాత్రగా వెలుతున్న భక్తులకు లక్ష్మి వేంకటేశ్వర ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణి చేవారు. గురువారం ఉదయం నుండి కన్నడీగులకు మజ్జిగ, పండ్లు, మంచినీరు ఆత్మీయంగా సేవలు అందించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఏడాది భక్తుల కొరకు ఏర్పాటు చేస్తామని, సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫర్టిలైజ్.ర్స్, ఫెస్టిసైడ్స్ మరియు సీడ్ డీలర్స అసోసియేషన్ నంద్యాలజిల్లా ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యుడు గుజ్జుల గౌరీశ్వరనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దం విజయ ఆనందరెడ్డి,మండ్ల వెంకటేశ్వర్లు, మండ్ల నారాయణ, మాకా సాయికృష్ణ. బోయ మండ్ల వెంకటరమణనాయుడు,నారాయణశెట్టి, కురువ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కొలిమిగుండ్ల, మార్చి 12, ప్రభాతవార్త: మండల పరిధిలోని కనకాద్రిపల్లి, అంకిరెడ్డిపల్లి గ్రామాల మధ్యలో గత 8న అల్ట్రాటెక్ సిమెంటు ప్యాక్టరీలో స్టోర్ మేనేజర్‌గా పనిచేస్తున్న జి మహానేష్ (37) అనే వ్యక్తి, ప్రతాప్‌రెడ్డి అనే వ్యక్తులు కొలిమిగుండ్లలో భోజనం చేసుకొని తిరిగివెళ్తు మలవిసర్జనకు వెళ్లి ప్రమాదవశాత్తు కిందపడి అపస్మారకస్థితిలోకివెళ్లగా అల్ట్రాటెక్ సిమెంట్ ప్యాక్టరీలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూల కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మరణించినట్లు మృతుని భార్య జంగం శ్రీలక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కొలిమిగుండ్ల సిఐ రమేష్‌బాబు తెలిపారు.

లింగ సమాత్వంపై బాలురకు అవగాహన సదస్సు

కర్నూలు విద్య, మార్చి 12, ప్రభాతవార్త: క్లస్టర్‌యూనివర్సిటి కర్నూలు పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ పురుషుల కళాశాల నందు కర్నూలు ఐసిడిఎస్, కళాశాల మహిళా సాధికారత విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ఇందిరాశాంతి అధ్యక్షతన లింగసమాత్వంపై బాలురకు అవగాహన సమావేశం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా ప్రముఖన్యాయవాది రాయపాటి శ్రీనివాస్ హాజరయ్యారు. ప్రిన్సిపాల్ ఇందిరాశాంతి మాట్లాడుతూ మన సమాజంలో సహజంగా పురుషులు స్త్రీల కంటే ఎక్కువ స్వేచ్ఛను కలిగి ఉన్నారని స్త్రీల పట్ల లింగ వివక్షత కూడ ఉందని విద్యార్థులైన మీరు చెడు చూడకుండా, చెడు వినకుండా, చెడు మాట్లాడకుండా తోటి విద్యార్థినిల పట్ల కుటుంబం మరియు సమాజంలోని మహిళల పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండాలని హితవు పలికారు. వన్‌స్టాప్ సెంటర్ అడ్మిన్ పి మేరి స్వర్ణలత సర్వజన ఆసుపత్రిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో వన్‌స్టాప్ సెంటర ద్వారా బాలికలు, మహిళల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని తెలిపారు. ప్రాజెక్టు కోఆర్డినేటర్ మౌనిక మాట్లాడుతూ విద్యార్థులు వ్యసనాలకు లోనుకాకుండా విద్యపై దృష్టిసారించాలని, మహిళల పట్ల వేధింపులకు పాల్పడితే తీవ్రమైన శిక్షలకు గురవుతారని తెలిపారు. శక్తిటీమ్ సభ్యులు ఎం మహాబూబ్ ఖాన్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం సత్యనారాయణ, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ ఫకృన్నీసా బేగం టి మాదన్న, వి నాగరత్నమ్మ, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్సీపి 16వ వార్షికోత్సవ వేడుకలు

ఆలూరు,మార్చి 12,ప్రభాతవార్త: నియోజకవర్గం కేంద్రమైన ఆలూరులో వైఎస్సార్సీపి 16వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి వాల్మీకి విగ్రహానికి పూలమాలు వేశారు. అనంతరం వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు.అనంతరం పార్టీ జెండాను ఆవిష్కారించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వైసిపి పార్టీ ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు స్థాపించబడిన పార్టీ అని దివంగత నాయకుడు డా.వై.యస్,రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ మాజీ సి.ఎం.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలు అమలు అయ్యాయన్నారు. ప్రజల సంక్షేమమే పార్టీ లక్ష్యమని భవిషత్తులో కూడా ప్రజలకు మరింత సేవ చేయాడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మల్లికార్జున, మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ చిన్న ఈరన్న, అరికేర వెంకటేష్, మొలగవల్లి రామాంజనేయులు, వరుణ్, మాజీ ఎంపిటిసి బాస్కర్, గుర్రం హోరి, రొక్కప్ప, ఈరన్న, కురువల్లి వివ, తుమ్మలబీడు మల్లికార్జున, బోయపాటి సురేంద్ర, వడ్డె మనోహర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన ఈబీజీ గోవింద్‌గౌడ్

హొళగుంద, మార్చి 12, ప్రభాతవార్త; మండలకేంద్రమైన హొళగుందలోని రాజనగర్ కాలనీలో నూరానీ జామియా మసీదులో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్, టీడీపీ యువ నాయకుడు ఈబీజీ రాజేంద్రగౌడ్, యువ నాయకుడు ఈబీజీ భువనేష్‌గౌడ్‌లు ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈబీజీ గోవింద్‌గౌడ్, యువ నాయకులు రాజేంద్రగౌడ్, భువనేష్‌గౌడ్‌లు మాట్లాడుతూ 20 ఏళ్లుగా నిరంతరాయంగా కొనసాగుతున్న సేవా సంప్రదాయం ఇఫ్తార్ విందు అని తెలిపారు. రంజాన్ పవిత్ర మాసంలో ముస్లీం సోదరులందరూ ఐక్యంగా జరుపుకునే ఈ ఇఫ్తార్ విందును గోవింద్‌గౌడ్ గత 20 సంవత్సరాలుగా ఒక సంప్రదాయంగా నిర్వహిస్తూ వస్తున్నారన్నారు. బుధవారం కార్యక్రమంలో భాగంగా రాజానగర్ కాలనీ నూరాని మసీదు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశామన్నారు. ముస్లీంలు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారన్నారు. రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక అని, కులమతాలకు అతీతంగా ఒదరూ కలిసిమెలిసి ఉండాలన్నదే ఈ విందు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ విందులో టీడీపీ నాయకులు కె.పీరన, చినిగి హుసేన్, పీరా సులేమాన్ పీర్‌సాబ్, ఉసేని, స్థానిక దూదేకుల పెద్దలు, మత గురువులు, టీడీపీ నాయకులు భారీ సంఖ్యలో సోదరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి కట్టుబడిన పార్టీ వైఎస్సార్సీపీనే..

హొళగుంద, మార్చి 12, ప్రభాతవార్త; ప్రజా సంక్షేమానికి కట్టుబడిన పార్టీ వైఎస్సార్సీపీనేనని వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ షఫీవుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె.గిరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం మండలకేంద్రమైన హొళగుందలో వైఎస్సార్సీపీ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాల సాధన కోసం ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2011 మార్చి 12వ తేదీన వైఎస్సార్సీపీ పార్టీని స్థాపించాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తనయుడు ఈసా, మల్లికార్జున, కో కన్వీనర్ సులువాయి కన్నయ్య, చంద్ర, కృష్ణయ్య, గాదిలింగప్ప పాల్గొన్నారు.

రైతులు ఈపంట నమోదు వివరాలను సరిచూసుకోవాలి

పగిడ్యాల, మార్చి 12,ప్రభాతవార్త : ఈ సంట పమోదు వివరాల,ముసాయిదా జాబితాలో ఉన్న వివరాలను రైతులు సరిచేసుకోవాలనీ మండల వ్యవసాయశాఖ అధికారి డి.మురళీధర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రబీసీజన్ 2025-26కు సంబంధించి అందరూ రైతులు వేసిన పంటలను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. అయితే నమోదు అయిన ముసాయిదా జాబితాను సంబంధిత రైతు సేవా కేంద్రంలో ప్రదర్శించడం జరిగిందన్నారు. ఈపంట నమోదు వివరాలు ముసాయిదా జాబితాలో ఉన్న వివరాలతో సరిచూసుకొని ఏమైనా వ్యత్యాసాలు ఉన్నచో వెంటనే సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా గ్రీవెన్స్ చేసుకుని సరిచేసుకోవాలన్నారు. ఈవిధంగా చేసుకోనియెడల పంట బీయాలకు ప్రభుత్వం మద్దతు ధరకు పంటలను అమ్ముకోవాలన్నా, ఇతర ప్రభుత్వ పథకాలన్నిటికీ పంట నమోదు కీలకమనీ, కాబట్టి ప్రతిరైతు జాగ్రత్తగా సరిచూసుకోవాలనీ, మండల వ్యవసాయశాఖ అధికారి డి.మురళీధర్ రైతులను కోరారు.

ఘనంగా వైఎస్సార్‌సీపీ అవిర్భావ దినోత్సవం

ఆళ్లగడ్డ, మార్చి 12, ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 వసంతాలుపూర్తి చేసుకొని 16వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంగుల నాని అదేశాల మేరకు గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఎగురవేసి ఘనంగా అవిర్భావ దినోత్సవం నిర్వహించారు. అనంతరం దివంగత నేత డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గొట్లూరు సుధాకర్‌రెడ్డి, డా.శీలం సురేంద్రారెడ్డి, నరసింహారెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి, గంగుల రామిరెడ్డి, మాదం చెన్నయ్య, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మొదటిరోజు విజయవంతంగా గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సిన్

రుద్రవరం, మార్చి 12, ప్రభాతవార్త: గర్భాశయ ముఖ క్యాన్సర్ ముందస్తు వ్యాక్సినేషన్ మొదటిరోజు విజయవంతంగా వ్యాక్సినేషన్ నిర్వహించామని ఆలమూరు ప్రాథమిక వైద్యాధికారులు అమర్నాద్‌రెడ్డి, రుద్రవరం ప్రాథమిక ఆరోగ్యవైద్యాధికారి శ్రావణిలు అన్నారు. గురువారం మండల కేంద్ర ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో, ఆలమూరు ప్రాదమిక ఆరోగ్యకేంద్రంలో వారు మాట్లాడుతూ 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్‌పివి వ్యాక్సిన్లు వేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఆలమూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలో 10 మంది బాలికలకు, రుద్రవరంలో 13 మంది బాలికలకు ఈహెచ్‌పివి టీకాలు వేయడం జరిగిందన్నారు. మిగిలిన వారికి మరుసటి రోజు వేయడం జరగుతుందన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్‌లు, వైద్యసిబ్బంది, ఆశాలు, పలువురు హెల్త్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన ఆరాధన మహోత్సవాలు

చాగలమర్రి, మార్చి 12, ప్రభాతవార్త: పట్టణంలోని శివరామనందా ఆశ్రమంలో సద్గురు శ్రీశ్రీశ్రీశంకరానందస్వాముల వారి 56వ ఆరాధనోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఆరాధన కలశస్థాపన పూజ, యోగేశ్వరనందగిరిస్వామి శ్రీస్వప్రకాశనందస్వాములచే గీతాపారాయణం, హోమాలను అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. అక్కడికి వచ్చిన తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో శ్రీవీరానందస్వామి, రమణానందగిరి స్వామి, రామకృష్ణానందగిరి స్వామి, కృష్ణానందమాతాజీ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల వివరాలు సేకరిస్తున్న ఉపాధ్యాయులు



కొలిమిగుండ్ల, మార్చి 12, ప్రభాతవార్త: మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లెలో 2026-27 విద్యా సంవత్సరానికి విద్యార్థుల చేరికలను పెంపొందించేందుకు అంకిరెడ్డిపల్లె పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటి కాన్వేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని 4, 5, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి అక్కడున్న 5 సంవత్సరాల పిల్లల వివరాలు సేకరించారు. అనంతరం విద్యార్థుల ఇంటివద్దకు వెళ్లి తల్లిదండ్రులను కలిసి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య, మధ్యాహ్నభోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు తల్లికివందనం సౌకర్యాలు వివరించారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం ఆదిశేషయ్య, రాజశేఖర్‌రెడ్డి, వెంకటేష్, అంగన్‌వాడీ కార్యకర్తలు రామేశ్వరీ, సుజాత పాల్గొన్నారు.

బడి అంటే ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాంకులు కాదు

- యుటిఎఫ్

నందికొట్కూరు,మార్చి 12,ప్రభాతవార్త: బడి అంటే ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు నాలుగు గోడలు సిలబస్, పరీక్షలు, ర్యాంకులు మాత్రమే కాదని బడి చుట్టు సమాజం ఉందని భవిషత్తులో ఈ బడిలో తయారయ్యే బాలబాలికలు సమాజ అవసరాలు కలిగిన వనరులుగా మారాలని అదే విద్య యొక్క లక్ష్యం అని ఆలక్ష్య సాధన మన చేతుల్లోనే ఉందని చదువు, సంస్కారం, నైతిక విలువలు దేశభక్తి, సమానత్వ భావన ఏర్పడే విదంగా ప్రభుత్వ బదులను తీర్చిదిద్దాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సుదాకర్, జిల్లా కార్యదర్శి ముర్తుజావలి అన్నారు. గురువారం స్తానిక సంతపేట స్కూల్ నందు బడిబాట కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతు ఈ నెల 15వ తేదీ నుంచి ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు వీధివీధి తిరిగి పిల్లల తల్లిదండ్రులను చైతన్యవంతం చేసే కార్యక్రమం ప్రారంబించ బోతున్నామని దీనికి అందరూ నడుముబిగించాలన్నారు. ఇప్పటికే యుటిఎఫ్ ప్రాంతీయ సదస్సులు, డివిజన్ స్తాయి, మండలస్తాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. భవిషత్తులో ప్రభుత్వ పాఠశాలలను బలోపితం చేసే దిశగా యుటిఎఫ్ కార్యకర్తలు ఉద్యమించాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిద మండలాల నాయకులు కార్యకర్తలు చంద్రశేఖర్, తిరుమలయ్య, వాసు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మెచ్చిన పార్టీ వైఎస్సార్సీపీ..!

(మొదటి పేజీ తరువాయి) : హయాంలో జరిగిందంటూ తప్పుడు ప్రచారాలు చేస్తూ పాలు కల్తీ జరిగితే అది కూడా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అంటూ తప్పుడు ప్రచారాలు చేస్తోందన్నారు. మద్యం కల్తీజరిగితే కూడా జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే అంటూ ప్రజలను కూటమి ప్రభుత్వం మభ్య పెడుతోందన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, త్వరలోనే చంద్రబాబు ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సిద్ధమయ్యారన్నారు. 2029లో అధికారంలోకి వచ్చేది వైఎస్సార్సీపీ ప్రభుత్వమేనని చెప్పారు. వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, ఆదోని పట్టణాధ్యక్షులు బి.దేవా, మురళీరెడ్డి, యూత్ మండల అధ్యక్షులు నల్లారెడ్డి, సన్నీ, మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి, స్టోర్ నాగరాజు, వెంకటేశ్వరరెడ్డి, అడ్వకేట్ జీవన్, తబ్బరాజ్, ఇర్ఫాన్‌బాషా, అశోక్, మల్లెల తాయన్న, ఉప్పర నారాయణ, పరిగెల నారాయణ, గాజుల నాగరాజు, ఏసోబు, చలపతి, ఉచ్చీరప్ప, చిన్న వీరప్ప, చిన్న ఈరన్న, భవాని ప్రసాద్, కుప్పయ్య, నరసింహులు, అబూబకర్, బాలాజీ, రఘునాథరెడ్డి, రామలింగేశ్వరయాదవ్, సందీప్, రామంజి, దానం రామకృష్ణ, శ్రీధర్, తాయన్న, వీరేష్, తారానాథ్, ప్రసాద్, నాగార్జున, ఆర్.వి.మోహన్‌బాబు, బ్యాంకు మల్లి, ఆర్.ఎఫ్. నాగరాజ్, చిన్న ప్రసాద్, ఎల్లప్ప, గంగాధర్, శ్రీలక్ష్మీ, జైపాల్, సంతెకూడ్లూరు ఎర్రిస్వామి, ఆరేకల్ డీలర్ అనిమేష్, పాండవగల్ గిడ్డయ్య, దుర్గప్ప, వెంకటేష్, రఘు, మిలిటరీ అంజిని, వీరాంజి, రవి, పూర్ణ, వెంకీ, రాఘవేంద్ర, దేవరాజ్, జయరాం,కల్లుబాయి గణేష్, షేక్షావలి, బాషా బాయ్, ఎరికల రమేష్, ఎరికల వెంకటేష్, ఎరికల లక్ష్మన్న, ఎరికల వీరన్న, చిన్న ఈరప్ప, ఈరన్న పాల్గొన్నారు.

ఘనంగా 16వ వైఎస్సార్‌సీపీ అవిర్భావ వేడుకలు

కొత్తపల్లి, మార్చి 12, ప్రభాతవార్త: దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయసాధనకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నమ్మకమే ఆయుధంగా అవిర్భవించిన వైఎస్సార్‌సీపీ 16వ అవిర్భావ వేడుకలు గురువారం మండల కేంద్రం కొత్తపల్లిలో వైసీపీ మండల కన్వీనర్ కిచ్చన్నగారి సుధాకర్‌రెడ్డి, జడ్పీటీసీ సోముల సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహానేత రాజన్నను ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. అనంతరం వైసీపీ మండల కన్వీనర్, జడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మండల ఉపాధ్యక్షుడు మహబూబ్ బాష, కో అప్షన్ మెంబర్ మహమ్మద్ గౌస్, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు షేక్ రహంతుల్లా, మండల జనరల్ సెక్రెటరీ మునిరంగ, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు గనముల పరిశురాముడు, వైసీపీ యువజన మండల అధ్యక్షుడు లింగారెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి, వైసీపీ నాయకులు చింతమాను శ్రీనివాసయాదవ్, నారాయణరెడ్డి, రమేష్‌బాబు, ఉస్మాన్ బాష పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణి

కొత్తపల్లి, మార్చి 12, ప్రభాతవార్త: కొత్తపల్లి మండలంలోని పలు పాఠశాలలకు పరీక్ష సామాగ్రిని శ్రీకాళి బైరవ నిత్యాన్నదాన సత్రం నిర్వాహకులు నాగార్జునగౌడ్ గురువారం పంపిణి చేశారు. మండలంలోని శివపురం జడ్పీ పాఠశాలలో 28 మంది విద్యార్థులకు, గోకవరం జడ్పీపాఠశాలలో 37 మంది విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లను పంపిణి చేసినట్లు ఆయన తెలిపారు. జైశ్రీరాం దాన ధర్మచారిటబుల్ ట్రస్ట్ ద్వారా 100 పరీక్ష ప్యాడ్‌లను పంపిణి చేయడం జరిగిందన్నారు. వాటిని పలు రకాల పాఠశాలల్లో పంపిణిచేసినట్లు ఆయన వివరించారు. పేద విద్యార్థుల కోసం చారిటబుల్ ట్రస్ట్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి తాము చదివిన పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి తీసుకురావాలని ఆకాంక్షించారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు

రుద్రవరం, మార్చి 12, ప్రభాతవార్త: మండల కేంద్రం రుద్రవరంలోని అమ్మవారి శాల నాలుగురోడ్ల కూడలిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈవేడుకలకు ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు కమిటీ మాజీ చైర్మన్ గంధం వీరరాఘవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్‌చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ కేవలం ఒక రాజకీయ పార్టీమాత్రమే కాదని ఆది ప్రజల ఆంక్షల నుంచి పుట్టిన మహాశక్తి అని ఆయన కొనియాడారు. ఈవేడుకల్లో వైసీపీనాయకులు తెలుగు టీఏ నరసింహారావు, కొల్లం పుల్లయ్య, కెసి నరసింహులు, ఎంపీపీ మబ్బు బాలస్వామి, కాతా చంద్రశేఖర్‌రెడ్డి, మాదార్ సాహెబ్, నజీర్ ఉశేన్, నంబర్1 వుశేన్, వైసీపీ సోషల్ మీడియా మండల కన్వీనర్ ఖాదర్‌బాష, ఎస్ భాస్కర్, అంకాలయ్య, మనోహర్, హర్ష తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వైకాపా పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు

బండిఆత్మకూరు, మార్చి 12, ప్రభాతవార్త: ప్రజల పక్షాన ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీ పార్టీనే అని మండల అధ్యక్షులు చిన్న సంజీవరెడ్డి అన్నారు. ఈమేరకు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, మండల అధ్యక్షులు చిన్న సంజీవరెడ్డిల అధ్వర్యంలో వైకాపా పార్టీ 16వ అవిర్బావ దినోత్సవ వేడుకలను గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అదేశాల మేరకు మండలంలోని 20 గ్రామపంచాయితీల్లో అయా గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు జెండావిస్కరణ చేసి పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతో ప్రజలు విసుగు చెందారని 2029లో తప్పనిసరిగా పార్టీ అధికారంలోకి వస్తుందని మళ్లి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రాగాల వెంకటరమణ, రాగాల బాబులు, దేషు వెంకటరామిరెడ్డి, అవుటాల నాగేశ్వర్‌రెడ్డి, వెంగల్‌రెడ్డి పేట సర్పంచ్ పల్లె సోమశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటిసి భాస్కర్, సంతజూటూరు రఘునాథ్‌రెడ్డి, కురువ శివశంకర్, దూదేకుల మౌలాలి, వివిధ గ్రామాల వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

50 శాతం రాయితీతో పశువుల దాన పంపిణి

పాములపాడు, మార్చి 12, ప్రభాతవార్త: పాములపాడు పశువైద్యకేంద్రంలో 50శాతం రాయితీతో పశువుల దాన పంపిణి చేసినట్లు పశువైద్యాధికారి భాస్కర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 27 బస్తాలు 50 కేజిల పరిమాణంతో పాములపాడు పశువైద్య కేంద్ర పరిధిలో రైతులకు పంపిణి చేయడం జరిగిందన్నారు. 50 కేజిల దాన ఖరీదు రూ.1100 కాగ 50శాతం రాయితీతో రూ.550లకు పంపిణి చేసినట్లు తెలిపారు అలాగే వేసవికాలంలో పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఎండకాలం పాడిపశువులకు దాన అందించినట్లయితే పాలదిగుబడి తగ్గకుండా ఉంటుందన్నారు. పశువులను ఉదయం 10 గంటల లోపు సాయంత్రం 4 గంటల తరువాత బయటకు వదలాలన్నారు. మధ్యాహ్న సమయంలో చల్లని నీటితో పశువులను కడగాలని, నీడ ప్రాంతంలో పశువులను ఉంచాలని సూచనలు చేశారు.

హెచ్‌పివి వ్యాక్సిన్ అత్యంత విలువైంది

బండిఆత్మకూరు, మార్చి 12, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల్లో వచ్చే గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడానికి హెచ్‌పివి వ్యాక్సిన్ చాల విలువైందని ఈ అవకాశాన్ని 14 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు వేయించుకోవాలని వైద్యాధికారులు డా.బావనారెడ్డి, డా.సవితలు అన్నారు. ఈవ్యాక్సిన్ వేయించుకోవాలంటే తల్లిదండ్రుల అంగీకారపత్రంతో పాటు అధార్‌కార్డు తీసుకురావాలన్నారు. ఈవ్యాక్సిన్‌ను ప్రతిరోజు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉందని సూచించారు. గురువారం దాదాపు 14 మంది బాలికలకు తల్లిదండ్రుల అంగీకారంతో వ్యాక్సిన్ వేయడం జరిగిందన్నారు. 14 సంవత్సరాలు నిండిన బాలికలు నిర్లక్ష్యం చేయకుండా తమ తల్లిదండ్రులకు తెలియజేసి వ్యాక్సిన్లు వేయించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో బండిఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం పాదయాత్రీకుల సేవలో శ్రీభువన గాయత్రి ఫౌండేషన్



కర్నూలు విద్య, మార్చి 12, ప్రభాతవార్త: కర్నూలు ఉల్చాల రోడ్డు వెంట ఉగాది సందర్భంగా అత్యంత భక్తిశ్రద్దలతో మండే ఎండల్లో శ్రీశైలం పాదయాత్రగా వెళ్లే కర్నాటక భక్తులకు శ్రీభువగాయత్రి ఫౌండేషన్ అధ్యక్షులు జులకంటి రఘునాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి హరి సింహానాయుడు ఆధ్వర్యంలో పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, తాగునీరు పంపిణి చేయడం జరిగింది. కర్నాటకకు చెందిన భక్తులు వేలాది మందిగా శివనామస్మరణతో మండుటెండలో పాదయాత్ర చేస్తున్నారని వారికి మనచేతనైన సహాయం అందించాలని శివభక్తులకు సేవచేయడం మహాపుణ్య కార్య క్రమం అని శ్రీభువనగాయత్రి ఫౌండేషన్ అధ్యక్షులు జులకంటి రఘునాథ్‌రెడ్డి, హరిసింహానాయుడు తెలిపారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు లక్ష్మీ సరోజ, ఫౌండేషన్‌సభ్యులు జగదీష్, ఐరన్‌షాపు రాము, ఆచారి వైద్యం రామనాయుడు, చెంచయ్యస్వామి, పాల్గొన్నారు.

ఇంటింటికి మీ వైకుంఠం జ్యోతి వాల్ పోష్టర్ విడుదల



ఆలూరు,మార్చి 12,ప్రభాతవార్త: పట్టణంలోని కోట వీదిలో 126,127 బూత్ కమిటీ సిబ్బంది ఇంటింటికి మీ వైకుంఠం జ్యోతి గోడ పత్రికలను విడుదుల చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో డీలర్ అంబన్న మాట్లాడుతు ఆలూరు టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి వారి సమస్యలను తెలుసుకొని వెంటనే ఇన్‌చార్జ్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే సమస్య పరిష్కారిస్తామని ఆయన తెలిపారు. అలాగే రాభోయే రోజుల్లో 12650127 బూత్ కమిటీలను మరింత బలోపేతం చేసి స్తానిక సంస్త ఎన్నికలలో విజయం సాదించి ఇన్‌చార్జ్‌కి కానుకగా ఇస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, బండారు లక్ష్మన్న, వన్నూరు స్వామి, వీరేష్, వీరభద్రగౌడ్ పాల్గొన్నారు.

16వ వసంతంలోకి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ..

నంద్యాల, మార్చి 12, ప్రభాతవార్త ప్రతినిధిః రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం, మడమతిప్పని పంతం, అడుగు తప్పని గమ్యం, 16వ ఏట వైఎస్సార్‌సీపీ, 15 ఏళ్ళ నమ్మకంతో మరో పోరాటానికి సిద్దంగా వైఎస్సార్ ఆశయాల వారసుడు, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పుట్టిన పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నేటితో 15 ఏళ్లు పూర్తిచేసుకొని 16వ వసంతంలోకి అడుగు పెడుతోంది. 2011 మార్చి 12 ఇడుపులపాయ సాక్షిగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నాటిన మొక్క నేడు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. ఈసందర్బంగా పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో వేడుకలు జరుపుకుంటున్నాయి. దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాల సాధనే లక్ష్యంగా ఓదార్పు యాత్ర ద్వారా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన జగన్ 2011లో వైఎస్సార్ సీపీని స్థాపించారు. 15 ఏళ్ళ ఈప్రస్థానంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జననేతగా ప్రజలకు చేరువయ్యారు. నాటి నుండి సాగిన జగన్‌మోహన్‌రెడ్డి పోరాటం అమోఘం, అనన్యసామాన్యం. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 3648 కిలోమీటర్ల సుదీర్ఘపాదయాత్ర పార్టీ చరిత్రలో ఒక కీలక మలుపు నంద్యాలలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష ఆధ్వర్యంలో వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పీపీ నాగిరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ మాబున్నిసా, ఎస్ఈసీ మెంబర్ రామలింగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దాల్మిల్ అమీర్, మున్సిపల్ వైస్ గంగిశెట్టి శ్రీధర్, స్టేట్ లీగల్‌సెల్ అధికార ప్రతినిధి అమృతరాజ్ తదితరులు పాల్గొన్న కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, స్టేట్ కమిటీ సీఈసీ మెంబర్ పీపీ నాగిరెడ్డిలు మాట్లాడుతూ జననేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రస్థానం ప్రజల సంక్షేమం కోసం కులమతాలకు, వర్గాలకు, ధనిక, పేద అనే బేధం లేకుండా ప్రజల సంక్షేమమే ఊపిరిగా నిరంతరం కృషిచేసి 15 ఏళ్లు పూర్తిచేసుకొని నేడు 16వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్బంగా రాష్ట్రవ్యాప్తంగా అవిర్భావ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఓదార్పు యాత్ర నుండి వేసిన అడుగులు ప్రజల సంక్షేమం దిశగా పోరాటాలు చేస్తు నేటికి 15వసంతాలు పూర్తిచేసుకుందన్నారు. కష్టాల నుండి కోట్లాది మంది ఆశయాల సాధనకు కృషి చేస్తున్న పార్టీగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. జననేత జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ తెరపై తనదైన ప్రత్యేకతను చాటుకున్నారు. మడమతిప్పని పంతం, అడుగు తప్పని గమ్యం వైపు పోరాటాలు చేస్తు 15 ఏళ్లు రాజకీయ ప్రస్థానంలో భాగస్వాములైన ప్రతి వైసీపీ నేతలకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు సరికొత్త ఉత్సాహంతో పార్టీని మరింత బలోపేతం చేయాలని రానున్న ఎన్నికల్లో మరోసారి రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమమే ఊపిరిగా పార్టీ అహర్నిశలు పనిచేస్తుందని తెలిపారు. జననేత 15 ఏళ్ళ ప్రస్థానంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు, అవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భవ వేడుకలు..!

పెద్దకడబూరు, మార్చి 12, ప్రభాతవార్త : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ వేడుకలు వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పెద్దకడబూరు లో గురువారం ఘనంగా నిర్వహించారు వైసిపి నాయకులు భారీ ర్యాలీగా వచ్చి బస్టాండ్ ఆ వరంలో ఉన్న పార్టీ జెండా ఆవిష్కరించారు అనంతరం వైయస్సార్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి అకాల మరణం తర్వాత ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీతో విభేదించి సొంతంగా వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ స్థాపించి ప్రజలకు ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. ఎంపీపీ శ్రీవిద్య వైసిపి నాయకులు చంద్రశేఖర్ ఆచారి ముక్కరన్న అర్లప్ప దస్తగిరి మహబూబ్ బాషా మహదేవ్ హనుమంత రెడ్డి వీరేష్ ఇసాక్ పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్‌ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

అవుకు, మార్చి 12, ప్రభాతవార్త: అవుకు మండలంలో వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రజల అభ్యున్నతి, ప్రజా శ్రేయస్సు కోసమే వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావం జరిగిందని వైఎస్ఆర్సిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డి అన్నారు. అవుకు పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అలాగే రామాపురం గ్రామంలో నాయకులు రామేశ్వర్ రెడ్డి, పేరం వెంకటసుబ్బారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు. అలాగే సుంకేసుల గ్రామంలో పార్థు, మంచాల నాగేశ్వరరెడ్డి, పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాను వీధి వీధిలో తిప్పుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామన్న, మదన గోపాల్ రెడ్డి, గిరి, మొరం సూర్యప్రకాశ్ రెడ్డి, దూదేకుల రమేష్ బాబు, వడ్డె రామకృష్ణ, తదితర వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ప్యాపిలి మార్చి12, ప్రభాతవార్త : భవన నిర్మాణ కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్‌ఏ. చిన్నరహిమాన్ డిమాండ్ చేశారు.సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ జలదుర్గం గ్రామంలో గురువారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునర్ ప్రారంభించాలని కోరారు. సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు చేయడం కారణంగా కూటమి ప్రభుత్వం దిగివచ్చి సంక్షేమ పథకాలను పునర్ ప్రారంభిస్తామని చెప్పిందని గుర్తు చేశారు. ప్రభుత్వం పెండింగ్ క్లైములకు వెంటనే నిధులు విడుదల చేసే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం వెంటనే అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ కార్మిక సంఘం నాయకులు షేక్ హుస్సేన్, సిఐటియు మండల సహాయ దర్శి పద్మశాలి. శ్రీనివాసులు, వడ్డే శ్రీనివాసులు ఆర్.మధు, రాసిపోగుల శివ ప్రతాప్, నారాయణస్వామి పాల్గొన్నారు..

జర్నలిస్ట్‌ను పరామర్శించిన పత్తికొండ మాజీ ఎమ్మెల్యే

వెల్దుర్తి, మార్చి12, ప్రభాతవార్త : గత వారం రోజుల క్రితం జరిగిన వెల్దుర్తి హైవేపై అమెజాన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వెల్దుర్తి మండలం వార్త విలేఖరి అమీర్‌ను గురువారం ఉదయం అతని ఇంటికి వెళ్లి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్బంగా కుటుంబ సభ్యులతో ఆమె మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. త్వరగా పూర్తిగా కోలుకుని మళ్లీ తన సేవలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర, జిల్లా, మండల వైస్సార్సీపీ నాయకులు బొమ్మనరవిరెడ్డి, శరభారెడ్డి, జడ్పీటీసీ డి.సుంకన్న, జగన్మోహన్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి,నాగార్జునరెడ్డి,నర్సింగ్ అశోక్ రెడ్డి, కృష్ణారెడ్డి,సంజీవరెడ్డి,కేశవ్, విక్రమసింహారెడ్డి, మల్లిరెడ్డి, చక్రపాణిరెడ్డి, రాజు, తదితరులు

కన్స్యూమర్ ఐడీకి చరవాణి నెంబరు లింక్ చేసుకోవాలి

వెలుగోడు,మార్చి12,ప్రభాతవార్త : గ్యాస్ ఉపయోగించే వినియోగదారులు తమ కన్స్యూమర్ ఐడికీ మీ సెల్ నెంబర్ తప్పకుండా లింక్ చేయాలని శ్రీలత గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా గ్యాస్ సరఫరా తగ్గిన నేపథ్యంలో వినియోగదారులు గ్యాస్ బుకింగ్ చేసిన వెంటనే సెల్ నెంబర్‌కు ఓటీపీ వస్తుందని, గ్యాస్‌బాయ్ గ్యాస్ ఇంటి వద్ద డెలవరీ ఇచ్చే సమయంలో తప్పకుండా ఓటీపీ చెప్పాలని లేని పక్షంలో గ్యాస్ డెలవరీ చేయలేమన్నారు. కావున ప్రతి వినియోగదారులు కన్స్యూమర్ ఉపయోగంలో ఉన్న సెల్ నెంబర్ లింక్ చేసుకోవాలన్నారు. అలాగే వ్యాపారసంస్థలైన హోటల్ గ్యాస్ వినియోగం 19.5 కేజీల గ్యాస్ సిలిండర్లు మాత్రమే వాడాలని గృహాలకు ఉపయోగించే 14.2 కేజీల గ్యాస్ సిలిండర్లు వాడరాదన్నారు. సివిల్ సప్లై అధికారుల తనిఖీల్లో గృహాలకు ఉపయోగించే సిలిండర్లు గుర్తిస్తే వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వినియోగదారులు గ్యాస్ బాయ్ గ్యాస్ సిలిండర్ డెలవరీ సమయంలో ఓటీపీ చెప్పి గ్యాస్ ఏజెన్సీకి సహకరించాల్సింది వారు కోరారు.

జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అవగాహన

కర్నూలు హాస్పటల్, మార్చి 12, ప్రభాతవార్త : కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థినిలకు టీకాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పద్మావతి హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ గురించి వివరించారు. బాలికలలో గర్భాశయ ముఖ క్యాన్సర్‌ను నివారించేందుకు ప్రభుత్వం హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను ఉచితంగా అందిస్తున్నదని ఆమె తెలిపారు. 14 సంవత్సరాలు పూర్తై 15 సంవత్సరాలు పూర్తికాని బాలికలు ఈ టీకాకు అర్హులని చెప్పారు. ఈ వ్యాక్సిన్ వేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ ముఖ క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. టీకాలు పూర్తిగా సురక్షితమైనవని కూడా స్పష్టం చేశారు. బాల్య వివాహాలు, ఎక్కువకాలం గర్భనిరోధక మాత్రల వినియోగం, వ్యక్తిగత పరిశుభ్రత లోపం, ధూమపానం, అనారోగ్యకర జీవనశైలి వంటి కారణాలతో పాటు వంశపారంపర్యంగా కూడా గర్భాశయ ముఖ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని ఆమె తెలిపారు. సచివాలయ ఆరోగ్య కార్యకర్త సుప్రియ, ఆశా కార్యకర్తలు, ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

ఎం.వి.ఐ ఆకస్మిక తనిఖీలు..



డోన్, మార్చి 12, ప్రభాతవార్త : డోన్ పట్టణంలో ఉన్నటువంటి ద్విచక్ర వాహనాల షోరూంలో లలో గురువారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా రవాణా శాఖ అధికారి, నంద్యాల వారి ఆదేశాల మేరకు డోన్ పట్టణంలోని ద్విచక్ర వాహనాల షోరూమ్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించబడినవి. ఈ తనిఖీలలో కొంతమంది డీలర్లు మరియు సబ్ డీలర్లు ఆర్‌టిఏ ఫీజులు అని చెప్పి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు గుర్తించబడింది. ఈ విషయంపై అవసరమైన చర్యలు తీసుకునేందుకు సంబంధిత నివేదికను జిల్లా రవాణా శాఖ అధికారికి పంపించబడుతుంది. అలాగే డోన్ పట్టణంలోని అన్ని ద్విచక్ర వాహనాల షోరూమ్ డీలర్లకు వాహనం యొక్క ఎక్స్ షోరూమ్ ధర, రోడ్ ట్యాక్స్, రోడ్ సేఫ్టీ సెస్ మరియు తాత్కాలిక రిజిస్ట్రేషన్ ఫీజులు స్పష్టంగా షోరూమ్‌లో ప్రదర్శించవలసిందిగా ఆదేశించబడింది. డీలర్లు ప్రదర్శించిన ధరలకు అదనంగా డబ్బులు వసూలు చేసినట్లయితే, ప్రజలు డోన్ ఆర్టీవో కార్యాలయం లేదా నంద్యాల ఆర్టీవో కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చునని వాహనాల కొనుగోలుదారులకు సూచించారు.

ఎం.అగ్రహారంలో సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ దౌర్జన్యం

మద్దికెర, మార్చి 12, ప్రభాతవార్త: మండలంలోని ఎం.అగ్రహారం గ్రామంలో గురువారం తహసీల్దార్ గుండాలనాయక్‌కు సర్వేనంబర్ 261పై అర్జీ అందించారు. గత ప్రభుత్వ హయాంలో 33 మందికి పొజిషన్ సర్టిఫికెట్ ఉండగా, అదే స్థలంపై సచివాలయం, రైతు సేవా కేంద్రం, హెల్త్ సెంటర్, ప్రభుత్వ కార్యాలయాలు ఉంటే మంచిదని అధికారులు తెలిపారు. మీకు మిగిలిన స్థలం మంజూరు చేయిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అంగీకరించారు. ఐదు సంవత్సరాలు గడిచినా ఇంకా మాకు స్థలం ఇవ్వలేదు. మా స్థలాలపై బండలు నాటడం జరిగిందని, సచివాలయం పక్కన మా సొంత స్థలాలు ఉన్నప్పటికీ పోవడానికి అడ్డంగా బండలు నాటడం ఎంతవరకు సమంజసమని లబ్ధిదారులు ఆరోపించారు. సర్పంచ్ విజేయుడు, పంచాయతీ కార్యదర్శి విజయ్ ప్రోద్బలంతో సచివాలయం, రైతు సేవా కేంద్రం, హెల్త్ సెంటర్ చుట్టూ వారం క్రితం బండలు నాటడం జరిగింది. ఆ స్థలంపై పొజిషన్ సర్టిఫికెట్ ఉన్న మాకు న్యాయం చేయాలని తహసీల్దార్‌ను లబ్ధిదారులు కోరారు.

ఘనంగా వైసీపీ పార్టీ ఆవిర్భావ వేడుకలు

మంత్రాలయం, మార్చి 12, ప్రభాతవార్త; మండలంలోని అన్ని గ్రామాల్లో వైసీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. 52-బసాపురం గ్రామంలో వైసీపీ మండలాధ్యక్షులు భీంరెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించగా రచ్చుమర్రి గ్రామంలో రోగప్ప, సర్పంచ్ మేకల సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కార్యకర్తల ఆధ్వర్యంలో జరిగాయి. ఇందులో భాగంగా ముందుగా మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైసీపీ జెండాను ఎగురవేశారు. వైసీపీ నాయకులు లక్ష్మయ్య, జెట్టి వీరేష్, పద్మనాభం, బంగారప్ప పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలో కేశవ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

కర్నూలు హాస్పిటల్, మార్చి 12, ప్రభాతవార్త : కర్నూలు టాటా బిల్డింగ్ ఇండియా 2025-26 ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో కేశవ మెమోరియల్ హై స్కూల్ బుధవార పేట పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలో జూనియర్, సీనియర్ విభాగాల్లో 6, 7, 8 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. జూనియర్ విభాగంలో మొదటి స్థానం - జె.టి.కె. పద్మ పత్రిక (6వ తరగతి) - గోల్డ్ రెండో స్థానం - బి. హారిక (7వ తరగతి) - సిల్వర్ మూడో స్థానం - బి. ఐశ్వర్య (6వ తరగతి) - బ్రాంజ్ సీనియర్ విభాగంలో మొదటి స్థానం - టి. ప్రభాస్ (8వ తరగతి) - గోల్డ్ రెండో స్థానం - పి. వైష్ణవి (8వ తరగతి) - సిల్వర్ మూడో స్థానం - ఎం. హారిణి (8వ తరగతి) - బ్రాంజ్ పోటీలో విజేతలైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

బీసీల రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉంది

కర్నూలు అర్బన్, మార్చి 12, ప్రభాతవార్త : ఓబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ బీసీల రిజర్వేషన్ పై స్పందించకుంటే ఎఐసిసి కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రకటనలు చేస్తున్నారని ఇది కాంగ్రెస్ పార్టీ అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ తీవ్రంగా ఖండిస్తోందని ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్ తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీల రిజర్వేషన్లపై చిత్తశుద్ధి ఇప్పటికే చాటుకుందని ముఖ్యంగా తెలంగాణలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనాన్ని గుర్తుంచుకోవాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఓబీసీ సంక్షేమ సంఘం చంద్రబాబు నాయుడు పైగాని, కూటమిలో ఉన్న భాగస్వామ్య పార్టీలు నాయకులపై గాని ఎటువంటి విమర్శలు చేయకుండా కాంగ్రెస్ పార్టీకి అదేవిధంగా రాహుల్ గాంధీ కు బీసీల రిజర్వేషన్ పై చిత్తశుద్ధి లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలపై చిత్తశుద్ధి ఎంత ఉందో అందరికీ తెలుసునని మీరు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీపై అదే విధంగా రాహుల్ గాంధీ పై అవాక్కులు, చవాక్కులు పేలితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

బాలికల ఉన్నత పాఠశాలకు భారీ విరాళం

బనగానపల్లె, మార్చి 12, ప్రభాతవార్త : బనగానపల్లె పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు ఇన్ఫినిటీ ఫిన్ కార్ప్ సొల్యూషన్ సంస్థ దాదాపు 4,16,000 రూపాయలు విలువ చేసే విరాళాన్ని అందించనుంది. ఈ విరాళంలో 50 డెస్కులు, 50 కుర్చీలు మరియు 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు మొత్తం 1,120 మంది విద్యార్థులకు అవసరమయ్యే పరీక్షా సామగ్రి కిట్లు ఉన్నాయి. ఈ అంశాన్ని ప్రకటిస్తూ ఆ సంస్థ రీజనల్ మేనేజర్ శ్రీ షేక్ చాంద్ బాష తెలిపారు. అందులో భాగంగా మొదటి విడతగా 10వ తరగతి విద్యార్థులైన 250 బాలికలకు పరీక్షా కిట్లు ఈ రోజు అందజేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ఎండి శ్రీ కాంత్ రవాల్కర్ ఈ విరాళం అందజేయాలని నిర్ణయించారని తెలిపారు. ఇనిఫినిటీ పిన్ కార్ప్ సంస్థ మిగిలిన ఉపకరణాలను ఏప్రిల్ మొదటి వారంలో అందజేస్తుందని తెలిపారు. ఆ సంస్థకు చెందిన శ్రీనివాసరెడ్డి, అశోక్, మహబూబ్ భాష, అనుక్ షఫీ, అశోక్, గారీతో పాటు పాఠశాల హెడ్మాస్టర్ ప్రసాద రావు, ఉపాధ్యాయులు పద్మావతి, శ్రీనివాసరెడ్డి, రామ్ మోహన్ రెడ్డి, సుబ్బరత్నమ్మ మరియు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ పార్టీ అవిర్భావ దినోత్సవం

నందవరం, మార్చి 12, ప్రభాతవార్తః వైఎస్సార్ పార్టీ 15 వసంతాలు పూర్తిచేసుకొని 16వ అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రమైన నందవరంలో మాజీ ఎంపీ బుట్టా రేణుక వర్గం మండల కన్వీనర్ జె శివారెడ్డి గౌడ్, గ్రామ సర్పంచ్ తోట సావిత్రి, రమేష్‌గౌడ్, దత్తాత్రేయ గౌడ్, చాంద్ తమ కార్యకర్తలతో కలిసి నందవరం బస్టాండ్‌లో జెండావిష్కరణ చేపట్టారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జీ ఎర్రకోట రాజారెడ్డి వర్గం సీనియర్ నాయకులు చుక్కా మల్లేష్, లింగమూర్తి, హాలహర్వి గ్రామంలో గద్దం నారాయణరెడ్డి సావిత్రమ్మ, చామలగూడూరులో వెంకటేశ్వర్‌రెడ్డి, ఇబ్రహింపురం ప్రకాష్‌రెడ్డి, ఒంటెద్దు లక్ష్మన్న, బసవరాజ్‌గౌడ్, నరసింహులు, చుక్కా మల్లిఖార్జున మాచాపురం సుధాకర్‌రెడ్డి, సత్తన్న, గోపాల్, చంద్రశేఖర్, గంగవరం శివన్న, పల్లెసోమశేఖర్‌రెడ్డి ఇబ్రహింపురం సకరప్ప, నూర్ బాషాలు పార్టీ అవిర్భావ దినోత్సవాల్లో పాల్గొన్నారు.

ప్రజల భద్రతే లక్ష్యంగా విస్తృత తనిఖీలు

నంద్యాల, మార్చి 12, ప్రభాతవార్త ప్రతినిధిః ప్రజల భద్రతే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు స్టాఫ్ వాష్ అండ్ గో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పోలీస్ అధికారులు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ అదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రైవేట్ వాహనాలు, ఆర్టీసి ట్రావెలింగ్ బస్సుల్లో ముఖ్యంగా రాత్రి పూట తిరిగే వాహనాల్లో ప్రజల భద్రతను దృష్టిలో వుంచుకొని రోడ్డు ప్రమాదాలు అరికట్టెందుకు, సరైన భద్రత చర్యలు,.జాగ్రత్తలు పాటించాలని బస్సుల్లో తనికీలు నిర్వహిస్తున్నారు. రోడ్డుప్రమాదాల నివారణకు నంద్యాల పోలీసులు అర్థరాత్రి నుండి తెల్లవారుజాము వరకు రాత్రిపూట తిరిగే వాహనాలను ఆపి స్టాప్ వాష్ అండ్ గో కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జిల్లాలోని కడప నుంచి నంద్యాల హైవే, కర్నూలు నుండి విజయవాడ వెళ్లె వాహనలు, నంద్యాల నుండి కర్నూలు ఎన్‌హెచ్ 44 హైవే కర్నూలు నుండి బెంగుళూరు వైపు వెళ్లె వాహనాలు, మరియు జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాల్లో ఈస్టాప్-వాష్ అండ్ గో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అంతేకాక వాహనాలకు సంబంధించిన ధృవపత్రాలు, డ్రైవర్ల లైసెన్సుల వంటి భద్రత ప్రమాణాలు సక్రమంగాఉన్నాయో లేదో పరిశీలిస్తున్నారు.

ఘనంగా వైయస్సార్ పార్టీ దినోత్సవం

డోన్, మార్చి 12, ప్రభాతవార్త : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆవిర్భవించి 16 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ పార్టీ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు అందులో భాగంగా డోన్ నియోజకవర్గం లో వైసీపీ కార్యాలయం నందు పార్టీ జెండా ఆవిష్కరించారు అనంతరం దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గరకు వెళ్లి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ సప్తశ్యాల రాజేష్ మాట్లాడుతూ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ పార్టీ స్వతంత్రంగా పెట్టి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన వ్యక్తిగా జగన్మోహన్ రెడ్డికి చెల్లుతుందని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలు అయితేనేమి సర్పంచ్ ఎన్నికలు అయితేనేమి ఎంపీటీసీ జడ్పీటీసీ ప్రతి ఎన్నికను సవాల్ గా తీసుకొని విజయం సాధించడానికి కృషి చేద్దామని వారిపేర్కొన్నారు. పట్టణఅధ్యక్షులు మల్లికార్జున్‌రెడ్డి మండల అధ్యక్షులు సోమేశ్ యాదవ్ పట్టణ ఉపాధ్యక్షులు మిట్టా రవికుమార్ క్వాలిటీ అబ్దుల్లా మల్యాల శ్రీనివాస్ రెడ్డి పాలుట్ల రఘురాం కుమ్మరి రాజు పూజారి వంశీ వడ్డే రంగస్వామి వడ్డే పాండు ఇంద్రానగర్ గద్దం సురేష్ వెంకట్ నాయన పల్లె రాంకుమార్ పెయింటర్ వెంకటేష్ రవి గౌడ్ మనోహర్ పాల్గొన్నారు .

బనగానపల్లెలో దివ్యాంగుల సమావేశం

బనగానపల్లె, మార్చి 12, ప్రభాతవార్త; పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఈ నెల 17న దివ్యాంగుల సమావేశం నిర్వహించనున్నారు. నంద్యాల జిల్లా దివ్యాంగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అంద నం దేవరాజు ఒక ప్రకటనలో దివ్యాంగులను సమావేశానికి ఆహ్వానించారు. అందనం దేవరాజు మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నారని, అలాగే దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయడంలో కూడా పాలకులు తగినంత ప్రాధాన్యం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగులకు ఉచిత రుణాలను 5లక్షల వరకు అందించడానికి 18 సంవత్సరాలుగా నిరంతర పోరాటం చేస్తున్నప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. అదనంగా, దివ్యాంగులను డీలర్‌షిప్‌లలో కేటాయించడం, అర్హులైన ప్రతి దివ్యాంగునికి త్రీవీలర్ స్కూటీలు పంపిణీ చేయడం, వార్షిక బడ్జెట్‌లో కేటాయించిన నిధులను దివ్యాంగుల సంక్షేమానికి ఖర్చు చేయడం వంటి డిమాండ్లను ఆయన ప్రభుత్వం వద్ద పూర్వపు పద్ధతిలో అమలు చేయాలని కోరారు. అంతేకాకుండా, 2026-27 వార్షిక బడ్జెట్‌లో దివ్యాంగులకు ఎంత నిధులు కేటాయించారో తెలియలేదని సూటిగా ప్రశ్నించారు. ఇళ్ల స్థలాలను కేటాయించి, ఇళ్లను నిర్మించి ఇవ్వడం కూడా మరో ప్రధాన డిమాండ్ అని ఆయన పేర్కొన్నారు. అందువల్ల బనగానపల్లె మండలం లోని దివ్యాంగులందరూ ఈ సమావేశాన్ని జయప్రదం చేసి దివ్యాంగుల హక్కులను కాపాడాలని అందనం దేవరాజు పిలుపునిచ్చారు. మండల దివ్యాంగ జేఏసీ నాయకులు మజీద్ గోపి, భాష వెంకటేశ్వర్లు, సాధిక్ పాల్గొన్నారు.

15న ఘంటసాల గాన కచేరి

బనగానపల్లె, మార్చి 12, ప్రభాతవార్త : బనగానపల్లె పట్టణంలోని బిసి గుర్రెడ్డి కాలనీలో ఈ నెల 15వ తేదీన ఘంటసాల గాన కచేరి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రికలను బిసి రాజారెడ్డి గురువారం విడుదల చేశారు. ఈ నెల 15వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు బిసి గుర్రెడ్డి కాలనీలోని ప్రియదర్శిని స్కూల్ ఎదుట ఈ గాన కచేరి నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని, ముఖ్యంగా మహిళలకు ప్రత్యేకంగా కూర్చునే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అభినవ ఘంటసాలగా గుర్తింపు పొంది లండన్‌లో స్పిరిట్ ఆఫ్ ఘంటసాల అవార్డు అందుకున్న సుప్రసిద్ధ సినీ గాయకుడు డి.ఎ. మిత్ర బృందం (హైదరాబాద్) ఈ గాన కచేరిలో పాల్గొని ఘంటసాల పాటలను ఆలపించనున్నట్లు చెప్పారు. అలాగే ప్రముఖ గాయని జ్యోతి, గాయకుడు హబీబ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. నెహ్రూ స్కూల్ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అరుణ భారతి సభ్యులు బొబ్బల మహేశ్వరరెడ్డి, బలరామయ్య, జ్యోతిష్యం వెంకట్రాముడు, భరతుడు, చంద్రమోళీశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, టిఎన్ఆర్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు మంచిమార్కులతో ఉత్తీర్ణులు కావాలి

పగిడ్యాల, మార్చి 12, ప్రభాతవార్త : పదవతరగతి విద్యార్థులు ఇష్టంతో చదివి 10వ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూదనరావు అన్నారు. 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు 6 నుంచి 9వతరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు గురువారం సాయంత్రం వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయితే ఊరుకు, ఉపాధ్యాయులుకు పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరువస్తున్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఉత్తీర్ణులు అయితే ముందుగా సంతోషించేంది విద్యాబోధన చేసిన గురువులనీ, అనంతరం తల్లిదండ్రులు, బందుమిత్రులన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు 10వతరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలనీ ఎంతో అంకితభావంతో విద్యాబోధన చేయడం అభినందనీయమన్నారు. 10వతరగతి అనంతరం మీకు ఇష్టమైన కోర్సులలో చేరాలనీ, ప్రైవేటు విద్యాసంస్థలలో డబ్బులు ఖర్చుచేయించి తల్లిదండ్రులకు ఇబ్బంది పెట్టవద్దన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌గురుకుల పాఠశాలలు, అదేవిధంగా మహాత్మాజ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు ఉన్నాయనీ అందులో చేరి ఉన్నత విద్యావంతులుగా రాణించాలన్నారు. 10వతరగతి పరీక్షలు రాయబోతున్న 33మంది విద్యార్థినీ విద్యార్థులకు హాల్‌టికెట్లుకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ప్రసంగించారు. ఈసందర్బంగా విద్యార్థినీల, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు పెరుమాళ్ళ మోహన్‌దాసు, అరుణకుమారి, రఫీ, కమలకుమారి, జకియాసుల్తానా, శశిరేఖబాయి,షంషీర్‌ఖాన్, స్టాప్ మణి, తోకల పీతాంబరెడ్డి, సుధాకర్, శివ మదునాయుడు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ అవిర్భావ దినోత్సవం

పగిడ్యాల, మార్చి 12, ప్రభాతవార్త : నందికొట్కూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ డాక్టర్ ధారా సుధీర్, వైఎస్సార్సీపి యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఆదేవాలమేరకు మండల కేంద్రమైన పగిడ్యాలలో గురువారం 16వ వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ అవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పగిడ్యాల జెడ్పీటిసి పుల్యాల దివ్య, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న ఆధ్వర్యంలో వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా ముందుగా బస్టాండులో ఉన్న దివంతనేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ ఆర్ రాజశేఖరెడ్డి విగ్రహానికి జెడ్పీటిసి పుల్యాల దివ్య, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న పులమాలవు వేసి నివాళ్ళుఅర్పించారు. వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను జెడీపటిసి పుల్యాల దివ్య అవిష్కరించారు. జెడ్పీటిసి పుల్యాల దివ్య, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమం కోసం ఆవిర్భవించిందన్నారు. వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హాయాంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రజల సంక్షేమంకోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అధికారంలో లేకపోయినా ప్రతిపక్షంలో ఉన్నా రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేయం జరుగుతుందన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యం..



హొళగుంద, మార్చి 12, ప్రభాతవార్త; మండలంలోని జెడ్పీహెచ్ఎస్ హొళగుంద పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల కోసం గురువారం ప్రేరణాత్మక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత, పదవీ విరమణ పొందిన హెచ్ఎం గాదిలింగప్ప (కురుగోడు) ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని లక్ష్యాన్ని సాధించడానికి పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. చదువు ద్వారా జీవితంలో ఉన్నత స్థానాలను సాధించవచ్చని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కబీర్, సీనియర్ ఉపాధ్యాయులు శాంతవీరమూర్తి, ఉపాధ్యాయులు దొడ్డబసప్ప, మంజుల, చాముండి, చన్నబసప్ప (లెక్చరర్), జె.రమేష్, పదవీ విరమణ పొందిన హెచ్ఎం, విద్యార్థులను ప్రోత్సమించారు.

వైయస్సార్ సేవలు చిరస్మరణీయం..



తుగ్గలి,మార్చి 12,ప్రభాతవార్త: దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అంధించిన పాలన ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయాయనివైసిపి రైతు విభాగం శ్రీనువాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షుడు జిట్టా నాగేష్, జడ్పిటిసి పులికొండ నాయక్, రామచంద్రారెడ్డి, రాచపాటి హనుమంతులు కొనియాడారు. గురువారం మండల కేంద్రమైన తుగ్గలిలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ మండల అధ్యక్షుడు అట్ల గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించి పార్టీ జెండాను ఆవిష్కారించారు. ఈ కార్యక్రమంలో రాతన మోహన్‌రెడ్డి, కో-ఆప్షన్ మెంబరు చాంద్‌బాష, మాజీ జడ్పీటిసి నారాయణ నాయక్, రాఘవరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, సత్యప్ప, ఉపసర్పంచ్ రామాంజనేయులు, రంజాన్, రాతన సురేష్, మాజీ సర్పంచ్ దేవరాజు, ఎంపిటీసి సుంకన్న, మామిళ్లకుంట సురేష్‌తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈవోఆర్ డి పై.. సభ్యులు ఆగ్రహం..!

: ప్రజా ప్రతినిధులంటే లెక్క లేదా ?
: పనులు చేపించరు.. సర్పంచులు చేసిన పనులకు బిల్లులు పెట్టడం లేదు
: గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే పై సభ్యులు ధ్వజం..

పెద్దకడబూరు మార్చి 12 (ప్రభాతవార్త : ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచులు , ఎంపిటిసిలు ప్రజా ప్రతినిధిలై ఉండి గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోరా ప్రజాప్రతినిధులను గాడిదలను చేస్తున్నారా అంటూఈ ఓఆర్ డి జయరాముడు పై ఎంపీపీ శ్రీవిద్య, హనుమాపురం ఎంపిటిసి సభ్యులు నరవ శశిరేఖ కల్లుకుంట దొడ్డి మేకల సర్పంచులు చంద్రశేఖర్ ఆచారి ఇస్మాయిల్ ఆగ్రహం వ్యక్తం చేశారు గురువారం మండల కేంద్రమైన పెద్దకడబూరు లో ఎంపీపీ శ్రీవిద్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశంలో తాగునీటి సమస్యపై సభ్యులు అధికారుల మధ్య వాగ్వాదం జరిగింది చాలా గ్రామాల్లో తాగునీటి పైపులైన్లు మురికి కాలువలో పైప్లైన్లు ఉన్న వాటిని మార్చకుండా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజల ఆరోగ్యాలపై ఇంత నిర్లక్ష్యం ఎందుకని ఈఓఆర్డిని నిలదీశారు సమావేశాల్లో చెప్పినప్పుడు మాత్రము తల ఊపి తర్వాత నెలలు గడుస్తున్నా చెప్పిన పనులను చేయకుండా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు సర్పంచులను పంచాయతీ కార్యదర్శులను కలుపుకొని గ్రామాల్లో తాగునీటి , పారిశుద్ధ్య ,రోడ్లు డ్రైనేజీ తదితర పనులను ముందుండి చేపించవలసిన అధికారే ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడం సిగ్గుచేటని పలువురు సభ్యులు విమర్శించారు ఇప్పటికైనా ఈఓ ఆర్డి పని తీరు మార్చుకోవాలని లేకపోతే ఇంటికి వెళ్లాలని ఆగ్రహం వ్యక్తం చేశారు రెండు మూడు రోజుల్లో పనులు చేయిస్తానని సభలో ఈ ఓ ఆర్ డి హామీ ఇవ్వడంతో సభ్యులు శాంతించారు పంచాయతీ ఏఈ మల్లయ్య మాట్లాడుతూ రెండు కోట్లతో గ్రామాల్లో సిసి రోడ్లు పనులు జరుగుతున్నాయని తెలిపారు ఏవో సుచరిత మాట్లాడుతూ పీఎం కిషన్ అన్నదాత సుఖీభవ కింద త్వరలో రైతుల ఖాతాలో 6000 రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుంది అన్నారు 14 ఏళ్ళు దాటిన మహిళలకు క్యాన్సర్ రాకుండా 60 వేల విలువచేసే ఇంజక్షన్లను ఉచితంగా ఇస్తున్నామని ఈ విషయాన్ని గ్రామ సభలో ప్రజలకు తెలియజేయాలని వైద్య అధికారులు తెలిపారు ఈ సమావేశము సర్పంచులకు చివరిది కావడంతో సర్పంచులను ఎంపీపీ శ్రీవిద్య సన్మానం చేసి వీడ్కోలు పలికారు సర్పంచులు ఎంపీపీని సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభావతి తాసిల్దార్ గీత ప్రియదర్శిని సొసైటీ చైర్మన్ లో మీ సేవ ఆంజనేయులు కందనాతి నరసప్ప బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ బాబురావు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

ప్రజా సంక్షేమం కోసం.. ఆవిర్భవించిన పార్టీ వైఎస్సార్సీపీ..!

- గడివేముల వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు మధుసూదన్‌గుప్తా
- మండలవ్యాప్తంగా ఘనంగా వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గడివేముల, మార్చి 12, (ప్రభాతవార్త; మండలకేంద్రమైన గడివేములలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో గడివేముల వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు మధుసూదన్‌గుప్తా ఆధ్వర్యం లో గురువారం నాడు వైఎస్సార్సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ మండలాధ్యక్షుడు మధుసూదన్‌గుప్తా, వైఎస్సార్సీపీ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ మండలాధ్యక్షుడు బొంతల మధుసూదనగుప్తా మాట్లాడుతూ పేదల సంక్షేమానికై వైఎస్సార్సీపీ పార్టీ ఆవిర్భవించిందన్నారు. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎప్పటి కప్పుడు ప్రజా సమస్యలపై కూటమి ప్రభుత్వంపై పోరాడతామని చెప్పారు. వైఎస్సార్సీపీ 15 ఏళ్లు పూర్తి చేసుకుని 16వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లోని వైఎస్సార్సీపీ నాయకుల ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ మహేశ్వరరెడ్డి, ఉప సర్పంచ్ బాలచెన్ని, వైఎస్సార్సీపీ నాయకులు రఘు, మాధవరెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, గని ప్రతాప్‌రెడ్డి, బొల్లవరం చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, బొల్లవరం భూపాల్‌రెడ్డి, సి.వి.రమణయ్య, చిందుకూరు వెంకటకృష్ణారెడ్డి, కొర్రపోలూరు సుబ్బారెడ్డి, కో ఆప్షన్ మెంబర్ హుసేన్‌బాషా, నంద్యాల వెంకటేశ్వర్లు, నభిరసూల్, రామకృష్ణారెడ్డి, బొరుగుల శ్రీను, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన ఎమ్మెల్యే

నందికొట్కూరు, మార్చి 12, ప్రభాతవార్త: ఈ నెల 16వ తేదీ నుండి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్న విద్యార్థులకు నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య ఆల్ ది బెస్ట్ తెలిపారు. గురువారం పట్టణం:లోని విజయవాణి హైస్కూల్ నందు యాజమాన్యం పరీక్షలను దృష్టిలో పెట్టుకొని చదువుల తల్లి శ్రీ సరస్వతిదేవి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా ధైర్యంగా పరీక్షలు రాసి రాష్ట్ర స్థాయిలో పేరు వచ్చేలా మంచి ఫలితాలు సాధించాలని ఆయన విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం సి.రామసుబ్బారెడ్డి, రామిరెడ్డి, సి.శేఖర్‌రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

బనగానపల్లెలో ఘనంగా వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

: వైయస్సార్సీపి పార్టీ శ్రేణుల మధ్య జెండా ఆవిష్కరణ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె, మార్చి 12 ప్రభాత వార్త: బనగానపల్లె నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని గ్రామాలు, వాడవాడల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను జరుపుకున్నారు. పార్టీ 15 వసంతాలు పూర్తి చేసుకుని 16వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా బనగానపల్లె పట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్సార్సీపీ పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ఆశయాల సాధన కోసమే వైఎస్సార్సీపీ పార్టీ ఆవిర్భవించిందన్నారు. ఎన్నో కష్టాలు, సవాళ్లను అధిగమిస్తూ నేడు పార్టీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని ప్రజల ఆదరణతో ముందుకు సాగుతోందన్నారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ వైఎస్సార్సీపీ అని తెలిపారు. గడిచిన 15 సంవత్సరాల్లో ఎన్నో ప్రతికూల పరిస్థితులను అధిగమించి అధికారంలోకి వచ్చి రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి రాష్ట్ర చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. గత రెండు సంవత్సరాలుగా కూటమి ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలతో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేస్తోందని ఆరోపించారు. అధికార పార్టీ ఒత్తిళ్లను తట్టుకొని అక్రమ కేసులకు భయపడకుండా వైఎస్సార్ పార్టీ జెండాను మోస్తున్న ప్రతి నాయకుడు, కార్యకర్తకు సెల్యూట్ చేస్తున్నానని తెలిపారు. రాబోయేది మళ్లీ వైఎస్సార్సీపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ శ్రేణులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన కూటమి నాయకులకు తగిన సమయంలో వడ్డీతో సహా సమాధానం ఇస్తామని హెచ్చరించారు. గత 15 సంవత్సరాలుగా పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన ప్రతి కార్యకర్తకు హాట్సాఫ్ తెలియజేశారు. 2029 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి నందవరం తులసి రెడ్డి తోట బుచ్చిరెడ్డి యాగంటి పల్లె బండి బ్రహ్మానందరెడ్డి అంబటి రవికుమార్ రెడ్డి పసుపల సన్నల జనార్దన్ రెడ్డి అబ్దుల్ ఫైజ్ అనిల్ అత్తార్ జహీద్ హుస్సేన్ తాయిర్ పాపిరెడ్డి సుబ్బారెడ్డి కె సురేష్ సూర కిషోర్ తిమ్మాపురం సురేష్ రెడ్డి జిల్లెల్ల శంకర్ రెడ్డి శివరామిరెడ్డి గాలి హనుమంతురెడ్డి లింగాల పెద్ద శివారెడ్డి వంగల సురేష్ కుమార్ రెడ్డి కైపమెదుల్ల ప్రతాపరెడ్డి అప్పలాపురం విజ్ఞేశ్వర రెడ్డి మోహన్ రెడ్డి వెంకటసుబ్బయ్య కృష్ణ పూజారి శ్రీనివాసులు శంకర్ రెడ్డి పెద్దన్న కరీం ప్రసాద్ రెడ్డి సాంబ శివారెడ్డి మనోహర్ రెడ్డి నీది శ్రీనివాసులు తమ్మడపల్లె యన్నం సుబ్బారెడ్డి కొత్తపేట సర్పంచ్ గోరంట్ల వెంకటరమణ గోవిందిన్నే బండికారి వెంకటయ్య వెంకటాపురం శ్రీనివాసరెడ్డి పండ్లాపురం రవీంద్రా రెడ్డి చిన్న రాజుపాలెం పాపన్న తాండ ఈశ్వర నాయక్ చెర్లో కొత్తూరు ఒంటెద్దు చిన్నపరెడ్డి మాధవ రెడ్డి నాగార్జున రెడ్డి సత్యం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి వై మనోహర్ రెడ్డి ఎర్రగుడి రామ సుబ్బారెడ్డి మిట్టపల్లి కాటసాని రామకృష్ణారెడ్డి కాపుర పల్లె నామాల మహేష్ పుల్లయ్య నందివర్గం మెటికెల నారాయణ తిమ్మాపురం సర్పంచ్ సురేష్ చెరువు పల్లె చిన్న పుల్లయ్య రామకృష్ణాపురం నాగేంద్ర పార్టీ కార్యకర్తలు, అభిమానులు కాటసాని అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కనువిందు చేసిన అపురూప దృశ్యం

కొత్తపల్లి, మార్చి 12, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కొత్తపల్లి సమీపంలో సూర్యోదయ సమయంలో అపురూప దృశ్యం కనువిందు చేసింది. కొత్తపల్లి కొత్తపల్లి కనికలమ్మ చెరువు సమీపంలో గురువారం తెల్లవారుజామున సూర్యోదయ సమయంలో అపూరూప దృశ్యం కనువిందు చేస్తుండడంతో ప్రకృతి ప్రియులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ అపురూప దృశ్యాలను వారి చరవాణిలో చిత్రీకరించారు. సూర్యోదయం, సూర్యస్తమయంలో కొన్ని ప్రదేశాల్లో మరింత అద్భుతంగా కనబడి ఆనందింపచేస్తాయి. ఎక్కడెక్కడో వెళ్లకుండా గ్రామాల్లో సూర్యోదయం చూసి ప్రకృతి ప్రియులు ఆనందం వ్యక్తం చేశారు.

ఘనంగా వైఎస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కోడుమూరు, మార్చి 12, ప్రభాతవార్త : 16వ వైఎస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో మండల కన్వీనర్ రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా పార్టీ కార్యాలయం ఎదుట ఆ పార్టీ శ్రేణులు వైసీపీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మండల వైసీపీ కన్వీనర్ రమేష్ నాయుడు,కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డిలు మాట్లాడుతూ రైతు బాంధవుడు,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్ రాజశేఖరరెడ్డి జనం గుండెల్లో నిల్చారని, ఆ మహనీయును ఆశయా సాధన కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందన్నారు. ఆ నేత బాసటల్లోనే గత ఐదేళ్ల పాటు సాగిన వైసీపీ హయంలో అన్ని వర్గాలకు, మహిళలకు,రైతులకు అండగా నిలబడి, అభివృద్ధిని పరుగులు తీయించారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అట్టర్ ప్లాప్ అయ్యావన్నారు. రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వచ్చిందని, మళ్లీ రాష్ట్రంలో జగనన్న పాలనతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీలో అధికారంలోకి రావడం ఖాయమని, ఆ దిశగా పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన బాధ్యత వైసీపీ శ్రేణులంతా సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు గుజరాతి ప్రవీణ్ కుమార్,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు క్రిష్ణారెడ్డి, లింగన్న, బుజ్జిరెడ్డి, మాదులు, రాఘవేంద్ర, కరెంట్ మల్లారెడ్డి, రవిశంకర్ ,జగదీష్, శివారాముడు,డిష్‌రవి,క్రిష్ణాపురం శ్రీనివాసరెడ్డి,ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐ ని కలిసిన పలువురు టిడిపి నాయకులు

పెద్దకడబూరు మార్చి 12 ప్రభాతవార్త : పెద్దకడబూరు మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మారుతిని గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో పలువురు టిడిపి నాయకులు కలిసిశారు బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ బాబురావు చిన్న తుంబలం సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప హెచ్ మురవని క్లస్టర్ ఇంచార్జ్ మురళి కృష్ణ బూత్ ఇంచార్జి శివ తదితరులు ఎస్ఐ మారుతికి ని కలిసి శాలువా పూలమాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామాల టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా భూమా నాగిరెడ్డి వర్ధంతి

చాగలమర్రి, మార్చి 12, ప్రభాతవార్త: దివంగత నేత భూమా నాగిరెడ్డి వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సంతమార్కెట్ సమీపంలోని టీడీపీ కార్యాలయంలో నంద్యాల జిల్లా బిసిసెల్ స్పోక్‌పర్సన్ చల్లా నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు భూమా నాగిరెడ్డి చి త్రపటానికి పూలమాలలు వేసి ఘనంగ నివాళ్లు అర్పించారు. భూమా నాగిరెడ్డి ఎమ్మెల్యేగా, ఎంపీగా చేసిన సేవలను వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు గుత్తి నరసింహులు, ఆవుల ప్రతాప్, బాబయ్య, టైలర్ బాష, భాస్కర్‌రెడ్డి, బషీర్, రామాంజీ, కరిముల్లా, బాలదస్తగిరి, హరిచంద్రారెడ్డి, సయ్యద్ బషీర్, అశోక్, ఓబులేసు, సురేంద్ర, సుధాకర్‌రెడ్డి, మోహన్ సమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన నిలబడి పోరాడే పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

: పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి

వెల్దుర్తి, మార్చి 12,ప్రభాతవార్త : ప్రజల పక్షాన నిలబడి పోరాడే పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి శ్రీదేవి అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవి రెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.స్థానిక వైకాపా కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి ప్రదీప్ కుమార్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి వైకాపా జెండాను ఎగురవేశారు.అనంతరం పాత బస్టాండ్ లో ఉన్న దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి కేక్ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ, పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గత 15 సంవత్సరాలుగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నో సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ ప్రజల నమ్మకాన్ని సంపాదించిందన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన పాలనలో రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని, అవి రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో అధికార పార్టీ అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలపై జరుగుతున్న దాడులు, అక్రమ కేసులు వంటి ప్రతికూల పరిస్థితుల మధ్య కూడా జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో పార్టీ ప్రజల పక్షాన ధైర్యంగా పోరాటం కొనసాగిస్తోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ముత్యాల శైలజ,మండల కన్వీనర్ రవిరెడ్డి, ఆర్టిఐ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తూరు వెంకటేశ్వర్ రెడ్డి, జడ్పిటిసి సుంకన్న,శరభారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నాగార్జునరెడ్డి,నర్సింగ్ అశోక్ రెడ్డి, కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి,కేశవ్, విక్రమసింహారెడ్డి, మల్లిరెడ్డి, జిల్లా కమిటీ నాయకులు,పత్తికొండ నియోజకవర్గం అనుబంధ సంఘాల అధ్యక్షులు,మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు,కార్యకర్తలు, మండల అనుబంధ కమిటీ సభ్యులు,పాల్గొన్నారు

తూతూ మంత్రంగా.. సామాజిక తనిఖీ బహిరంగ సభ..

- మార్చి చివరి నాటికి పెండింగ్ బిల్లులు పూర్తి చేయాలి..
- డ్వామా ఇంచార్జీ పిడి మాధవిలత..

కోసిగి, మార్చి 12, ప్రభాతవార్త : కోసిగి మండలంలోని వివిధ గ్రామాలో జరిగిన పనులకు సంబందించి గురువారం కోసిగిలో జరిగిన సామాజిక తనిఖీ బహిరంగ సభతూతూ మంత్రంగా జరిగింది..స్థానిక ఉపాధి హామీ పథకం కార్యాలయం ఆవరణంలో 18వ విడత సామాజిక తనిఖి బహిరంగ సభసమావేశంను జిల్లా డ్వామా ఇంచార్జీ పిడి మాధవిలత నేతృత్వంలో, ఇంచార్జీ ఏపివో అబ్దుల్ ఖాలీక్ ఆధ్వర్యంలో నిర్వహించారు..ఈ సందర్భంగా ఇంచార్జీ పీడి మాధవిలత మాట్లాడుతూ ఇళ్ల నిర్మానాలు లే అవుట్లు, సొంతంగా కట్టుకున్న ఇళ్ల నిర్మానాలు2006 కాగా వివిధ దశలో ఉన్నాయి.. అయితే ఇప్పటి వరకు 47 వేల పనిదినాలకు బిల్లులు చేయగా ఇంకా 1,11,140 పనిదినాలు ఎందుకు ఆలస్యం చేస్తున్నారని, వీటిని ఈ నెల చివరి నాటికి పూర్తి చేయించాలని హౌసింగ్ ఏఈ స్వరూప్, ఏపివో అబ్దుల్ ఖాలీక్‌లకు ఆదేశించారు.. అలాగే 1.4.2024 నుంచి 31.3.2025వ ఆర్థిక సంవత్సరంలో 1317 పనులకు గానూ రూ.12,51,89,912లు ఖర్చు చేసినట్లు చూపించారు.. ఇందులో పంచాయతీరాజ్ కింద సీసీ రోడ్డు, సచివాలయాల భవనాలునిర్మించగా, మిగిన నగదుతో ఉపాధి వేతనాలు కూలీలలకు ఖర్చు చేసినట్లు తెలిపారు..ఇందులో పలు గ్రామాలో అక్కడక్కడ పనులు చేయకుండా బిల్లులు చేసుకుని రికార్డులు సక్రమంగా లేని కారణంగా రికవరీకి ఆదేశించినట్లు తెలిపారు.. ఇక పలుగ్రామాల్లో జరగాల్సిన పనులు గురించి తూతూ మంత్రంగా తనిఖీ నిర్వహిస్తూ సభను ముగించేసారు.. ఈ కార్యక్రమంలోపంచాయతీరాజ్ ఏఈ మాలిక్, స్టేట్ రీసోర్సు పర్సన్ రాజు, విజిలెన్సు అధికారులు ఆదినారాయణ, బేగం, ఏపిడి లోకేశ్వర్,ఏపివోలు ఖాలిక్, మాధవశంకర్, శేఖర్, మాజీ సర్పంచ్ ముత్తారెడ్డి..తదితరులు పాల్గొన్నారు..

హెచ్‌పివి వ్యాక్సిన్ అత్యంత విలువైంది

బండిఆత్మకూరు, మార్చి 12, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల్లో వచ్చే గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడానికి హెచ్‌పివి వ్యాక్సిన్ చాల విలువైందని ఈ అవకాశాన్ని 14 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు వేయించుకోవాలని వైద్యాధికారులు డా.బావనారెడ్డి, డా.సవితలు అన్నారు. ఈవ్యాక్సిన్ వేయించుకోవాలంటే తల్లిదండ్రుల అంగీకారపత్రంతో పాటు అధార్‌కార్డు తీసుకురావాలన్నారు. ఈవ్యాక్సిన్‌ను ప్రతిరోజు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉందని సూచించారు. గురువారం దాదాపు 14 మంది బాలికలకు తల్లిదండ్రుల అంగీకారంతో వ్యాక్సిన్ వేయడం జరిగిందన్నారు. 14 సంవత్సరాలు నిండిన బాలికలు నిర్లక్ష్యం చేయకుండా తమ తల్లిదండ్రులకు తెలియజేసి వ్యాక్సిన్లు వేయించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో బండిఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబా గురుకుల పాఠశాలలో తాగునీటి ఎద్దడి

: విద్యుత్ మోటార్ కాలిపోవడంతో తప్పని నీటి కష్టాలు
-పట్టించుకొని అధికారులు

చాగలమర్రి, మార్చి 12, ప్రభాతవార్త: స్థానిక చాగలమర్రి పట్టణంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న సంబంధితశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో తాగునీటి కోసం విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గురువారం తాగునీరు లేక పాఠశాలలో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులున్నాయి. హాస్టల్‌లో ఉన్న విద్యుత్ మోటార్ కాలిపోవడంతో అక్కడ శుద్ధ జల యంత్రాలకు నీరు లేకపోవడం ద్వారా నీటి ఎద్దడి ఏర్పడింది. బయటి నుండి ఆటో ట్యాంకరు తెప్పించుకొని హాస్టల్‌కు తరలించారు. విద్యుత్ కష్టాలున్నాయని తెలిసి కూడ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శలున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలిపోయిన విద్యుత్ మోటార్‌కు మర్మమ మ్మతులు చేసి తాగునీటి ఎద్దడిని తీర్చాలని విద్యార్థినిలు కోరుతున్నారు.

చదువులో అందరికి 'ఆదర్శ'ంగా ఉండండి..

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి..

కోసిగి, మార్చి 12, ప్రభాతవార్త : చదువు పట్ల ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉంటూ స్కూల్‌కు మంచి పేరు తీసుకురావాలని జిల్లాలో ఆదర్శ పాఠశాలకు ప్రత్యేక స్థానంతెచ్చి ఉపాధ్యాయుల పేరు నిలబెట్టాలని మంత్రాయం టీడీపీ ఇంచార్జీ నల్లగౌను రాఘవేంద్రరెడ్డి పిలుపునిచ్చారు.. మండల కేంద్రంకోసిగిలోని ఏపి మోడల్‌స్కూల్‌లో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.. పాఠశాల ఇంచార్జీ ప్రిన్సిపల్ సుందర్‌పాల్ నేతృత్వంలోపాఠశాల చైర్మన్ లక్ష్మినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ పాఠశాల వార్షికోత్సవంలో పలువురిని అలరించింది.. ముఖ్యంగా పాఠశాలబాలికలు వేసిన సాంప్రదాయ నృత్యం, కోలాటాలు ఎంతో అలరించాయి..ఈ వార్షికోత్సవంకు ముఖ్య అతిథిగా హాజరైన ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డితో పాటు పాఠశాలకు స్థలం ఇచ్చిన దాత నరసింహమూర్తి చేత జ్యోతి ప్రజ్వాలన చేసారు.. అనంతరం జరిగినసభలో రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌ల ఆధ్వర్యంలో విద్యపై ప్రత్యేక దృష్టిని సారించారన్నారు.. ఇందులో భాగంగానే మధ్యాహ్న భోజన పథకంలోనాణ్యమైన ఆహారంతో పాటు పుస్తకాలు, బ్యాగులు, బూట్లు యూనిఫామ్‌లను ఇస్తూనే తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి తల్లిఖాతాలో 15వేలు నగదును వేయడం



జరుగుతుందన్నారు..ముఖ్యంగా విద్యార్థులకు ఫీజు రియాంబర్స్‌మెంట్, విదేశి విద్య, పైచదువులకు ఆర్థిక సాయం లాంటివి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి విద్యను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.. అందుకే ప్రతి విద్యార్థిబాగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరును తీసుకురావాలనా న్నరు.. అంతేకాక రానున్న పదో తరగతి పబ్లిక పరీక్షలనుబాగా రాసి జిల్లాలోనే కోసిగి పేరును ఫస్ట్ తీసుకురావాలని కోరారు..ప్రధాన రహదారి నుండి పాఠశాల వరకు తనవంతు సాయంగాసీసీ రోడ్డును మంజూరు చేయడయం జరిగిందని ఇది వారం రోజుల్లో పని జరుగుతుందన్నారు.. అనంతరం విద్యార్థులు చేసిన భరత నాట్యం, సాంప్రదాయ నృత్యాలు వచ్చిన వారిని అలరించారు.. ఈ సందర్భంగా పాఠశాలకు స్థలం ఇచ్చిన దాత నరసింహమూర్తిని పాఠశాల యాజమాన్యం, నాయకులు ప్రత్యేకంగా సన్మానం చేసారు..ఈ కార్యక్రమంలో సిఐ మంజునాథ్, ఎస్ఐ రమేష్ రెడ్డి, నాయకులు పల్లెపాడు రామిరెడ్డి, ముత్తారెడ్డి, వక్రాణి వెంకటేశ్వర్లు, మాణిక్యరాజు, సురేష్‌నాయుడు, చింతలగేని నర్సారెడ్డి, హోళగుంద కోసిగయ్య, సాతనూరు కోసిగయ్య, సొట్టయ్య, మోడల్ స్కూల్ పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..